వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 20, మే 2026 16 పేజీలు





స్థానిక సర్పంచినే 2వేలు డిమాండ్ చేసిన నిర్వాహకులు..!?

- అంత్య పుష్కరాల సాక్షిగా హెచ్‌పి గ్యాస్ దందా...
- భూపాలపల్లి టు కాళేశ్వరం..!
- పుష్కరాల సాకుతో అదనపు వసూల్లు..
- సిలిండర్‌కు 2వేలు డిమాండ్..?
- శాశ్వత తాత్కాలిక హోటల్లే వారి టార్గెట్..!?
- ముక్కున వేలేసుకున్న స్థానికులు...!



కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి

# 2వేలు కొట్టు..! ఏ సిలిండర్

2లో

మహాదేవపూర్, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో హెచ్ పి గ్యాస్ నిర్వాహకుల దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా నడుస్తుంది. వివరాలిలా ఉన్నాయి. గృహ అవసరాల కోసం ఉపయోగించాల్సిన ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టడం సామాన్యులను ఆందోళనకు గురిచేస్తుంది. ఈనెల 21 నుండి జూన్ 1 వరకు సరస్వతి అంత్యపుష్కరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్న విషయం విధితమే.




## సింగరేణిలో మరో 9 కొత్త గనులు

- 20 ఏళ్ల పాటు బొగ్గు ఉత్పత్తికి ప్రణాళికలు
- ప్రభుత్వ చొరవతో ముమ్మర ప్రయత్నాలు
- ఇంధన అవసరాలు, ఉపాధి అవకాశాల పెంపు

16లో





# పుష్కరాల మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

మహదేవపూర్, మే 19, ప్రభాతవా



సరస్వతి అంత్య పుష్కరాల పనుల్లో మిగిలిన పనులను బుధవారం వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళేశ్వరంలో సరస్వతి ఘాట్, గోదావరి నది ఒడ్డు, టెంట్ సిటీ, మ్యూజియం తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని సమీక్షి ంచిన కలెక్టర్, మిగిలిన పనులను రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మ్యూజియం పనులు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమయానికి సిద్ధం చేయాలని, పరిశుభ్రత, భద్రత, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, డిఎస్పీ సూర్య నారాయణ, ఆర్డిఓ రవీందర్, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## 2వేలు కొట్టు
# సిలిండర్ పట్టు..!

అంత్య పుష్కరాల సాక్షిగా హెచ్‌పి గ్యాస్ దందా...

భూపాలపల్లి టు కాళేశ్వరం..!

పుష్కరాల సాకుతో అదనపు వసూల్లు..

సిలిండర్‌కు 2వేలు డిమాండ్..?

శాశ్వత తాత్కాలిక హోటల్లే వారి టార్గెట్..!?

స్థానిక సర్పంచినే 2వేలు డిమాండ్ చేసిన నిర్వాహకులు..!?

ముక్కున వేలేసుకున్న స్థానికులు...!

మహాదేవపూర్, ప్రభాతవార్త

: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో హెచ్ పి గ్యాస్ నిర్వాహకుల దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా నడుస్తుంది. వివరాలిలా ఉన్నాయి. గృహ అవసరాల కోసం ఉపయోగించాల్సిన ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టడం సామాన్యులను ఆందోళనకు గురిచేస్తుంది. ఈనెల 21 నుండి జూన్ 1 వరకు సరస్వతి అంత్యపుష్కరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా కాళేశ్వరంలో శాశ్వత, తాత్కాలికంగా వెలసిన హోటల్లు తిను బండారాల కేంద్రాలను టార్గెట్ గా గిరిజన సహకార సంస్థ వారు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పై అదనంగా 2000/ రూపాయల వసూళ్ల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతుంది. మహదేవపూర్ నుండి సరఫరా చేయాల్సిన ఎల్పిజి సిలిండర్లు కొరత ఉందని దాటవేశారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి నుండి గ్యాస్ సిలిండర్ల లోడుతో మంగళవారం బొలెరో ట్రాలీ కాళేశ్వరం వచ్చింది. సమాచారం తెలుసుకున్న ఎల్పిజి బాధితులు సదరు వాహనం దగ్గరికి బుకింగ్ చేసుకున్న రసీదుతో చేరుకుని సంబంధిత నిర్వాహకులను బుకింగ్ చేసుకుని 15 రోజులు గడుస్తుంది ఎల్పిజి కావాలని కోరారు. మేము మహదేవపూర్ నుండి సరఫరా చేయడం లేదు. భూపాలపల్లి నుండి సరఫరా చేస్తున్నామని సమాధానం ఇచ్చారు. ఎల్పిజి సిలిండర్ కావాలనుకుంటే అదనంగా 2వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### స్థానిక సర్పంచ్‌ని డబ్బులు డిమాండ్ చేసిన నిర్వాహకులు...!



కాళేశ్వరం సర్పంచ్ వెన్నపు రెడ్డి మోహన్ రెడ్డి ఎల్పిజి సిలిండర్ తో గ్యాస్ బుకింగ్ ఓటిపి నెంబర్ తీసుకొని నిర్వాహకుల దగ్గరికి వెళ్లి ఎల్పిజి బుకింగ్ చేసుకుని వారం రోజులు గడుస్తుంది. గ్యాస్ ఇవ్వాలని కోరారు. అదనంగా 2వేలు రూపాయలు ఇస్తేనే గ్యాస్ సిలిండర్ ఇస్తామని బాధితునికి తెల్పి చెప్పారు. అవాక్కైనా సర్పంచ్ గిరిజన సహకార సంస్థ మేనేజర్ ను సంప్రదించగా వారు అందుబాటులోకి రాలేదు. ఏజెన్సీ పేరుతో అక్రమంగా దందా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా దళారులపై పై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

### పుష్కరాల సాకుతో దోపిడి...

సరస్వతి అంత్యపుష్కరాల ఉత్సవాలని ఆసరాగా చేసుకుని కృత్రిమ కొరతను సృష్టించి దళారులు అధిక ధరలకు విక్రయించడంతో సామాన్య ప్రజలను దోపిడీకి గురి చేస్తున్నారు. భక్తుల రద్దీ హోటల్లు క్యాటరింగ్ సేవల డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను, 2వేలు నుండి 3వేలు రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బుకింగ్ చేసి ఓటిపి చూపిస్తే 2వేలు అసలు బుకింగ్ లేకుంటే 3వేలు రూపాయలు డిమాండ్ చేయడం కొసమెరుపు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా

**చెట్లముప్పారంలో డాక్టర్ మురళి నాయక్ పర్యటన**

ఇనుగుర్తి, మే 19, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చెట్లముప్పారం గ్రామంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మంగళవారం పర్యటించారు. గ్రామంలోని పలు బాధిత కుటుంబాలను ఆయన స్వయంగా కలిసి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ముందుగా చెట్లముప్పారం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కామినేని భిక్షం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. నేరుగా ఆయన నివాసానికి చేరుకున్నారు. భిక్షం ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యానికి అవసరమైన సహకారం అందిస్తామని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఇటీవల మరణించిన గ్రామానికి చెందిన తండా ముత్తమ్మ ఇంటికి వెళ్లి, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మురళి నాయక్ పరామర్శించారు. ముత్తమ్మ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఈ పరామర్శ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురెల్లి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బైరు అశోక్, జిల్లా నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సభ్యులు కాలేరు శివాజీ, చెట్లముప్పారం గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్, ఏరుపుల నరసింహ, మాజీ ఎంపీటీసీ జగన్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, బ్లాక్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు ఇస్తావత్ చందు, పెద్దతండా సర్పంచ్ నరేష్, లక్ష్మీపురం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రావుల మల్లేష్, గంజి రాజేందర్ రెడ్డి, దేవులపల్లి వెంకన్న, ప్రభాకర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ మాలోతు కవిత

ఇనుగుర్తి, మే 19, ప్రభాతవార్త:



ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తల ఇళ్లలో ఇటీవల చోటుచేసుకున్న వరుస విషాదాలు ఆయా కుటుంబాల్లో తీవ్ర శోకాన్ని నింపగా, వారికి మనోధైర్యాన్ని కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోతు కవిత మంగళవారం స్వయంగా వెళ్లి పరామర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ పింగిలి శ్రీనివాస్ తల్లి రాధమ్మ, అలాగే వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒర్సు కొమురయ్య భార్య రాములమ్మ ఇటీవల కన్నుమూసిన విషయం విదితమే. ఈ దుర్ఘటనల సమాచారం తెలుసుకున్న కవిత.. హుటాహుటిన ఇనుగుర్తి చేరుకుని శ్రీనివాస్, కొమురయ్యల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వర్గీయ రాధమ్మ, రాములమ్మల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, ఇలాంటి కష్ట కాలంలోనే కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఏ కష్టం వచ్చినా పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆమె వెంట స్థానిక నేతలు, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బందారు శ్రీనివాస్ రెడ్డి, బేతమల్ల చంద్రయ్య, ఎం.డీ రహీం, వేముల శ్రీనివాస్, గోపదాస్ కృష్ణ, బూర రజినీకాంత్, పెండ్లి మహేందర్ రెడ్డి, కొమురయ్య, ఉమ్మగాని మల్లయ్య, నవనందుల శ్రీనివాస్, గద్దం శ్రీకాంత్, ఒర్సు తిమ్మన్న, కందునూరి వెంకన్న, మోటమారి యాకసాయిలు, మల్లెపాక రమేష్, చీదురు రాము, ఎండీ అమీర్, వర్ధోలు అశోక్, బేతమల్ల మనోజ్ తదితర పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

## రాజనీతి శాస్త్రంలో కుమారస్వామికి డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మే 19 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం పరిశోధకులు చీకటి కుమారస్వామికి పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కుమారస్వామి ఖీరోల్ ఆఫ్ రీజినల్ పొలిటికల్ పార్టీస్ ఇన్ ఇండియా విత్ స్పెషల్ రిఫరెన్స్ టూ తెలంగాణస్టేట్ ” అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని రాజనీతిశాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రన్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ కుమారస్వామికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోనే రాష్ట్ర అభివృద్ధి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా పాలన ప్రభుత్వం తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చొప్పదండి పట్టణం లోని బి సి కాలనీ లో పద్మశాలి సంఘం భవన ప్రహరీ గోడ నిర్మాణం కు 5 లక్షల రూపాయల ప్రొసీడింగ్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కౌన్సిలర్లు వడ్లూరి అనూష శ్యాంసుందర్, కొట్టె సునీత అశోక్ తో పాటు బి సి కాలనీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సఖి సెంటర్ సేవలపై మహిళలకు అవగాహన



నర్సంపేట,మే 19,ప్రభాతవార్త

మండలంలోని గురిజాల గ్రామంలో గ్రామ సమైక్య మహిళలతో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సఖి సెంటర్ కేస్ వర్కర్ స్వప్న గారు పాల్గొని మాట్లాడడం జరిగింది. సఖి సెంటర్ మహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ అధ్వర్యంలో పనిచేస్తుంధని చెప్పడం జరిగింది.స ఖి సెంటర్ ద్వారా మహిళలకు,పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల,బాలికల రక్షణ,భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్,సహాయము,న్యాయ సహాయము, వైద్య సహాయము,తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని,అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది.అలాగే ప్రస్తుత సమాజంలో మహిళలు బాలికలు ఎదుర్కొంటున్న హింస వాటికి కారణాలు మహిళల బాలికల హక్కులు చట్టాల గురించి ముఖ్యంగా గృహహింస చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, పోస్కో చట్టం, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ 100,181,1098,14567 వంటి వాటిపై అవగాహన కల్పించారు.అలాగే ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న హింస మనుషులు మానవత విలువలు కోల్పోయి ప్రవర్తిస్తున్న తీరుపై మాట్లాడుతూ కుటుంబంలో పిల్లలను పెంచే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర ఎక్కువగా ఉంటుందని వారిని విలువలతో పెంచగలిగినట్లయితే వచ్చే తరంలో అయినా హింస లేని సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసి వనమ్మ,విఓఏ లత,అధ్యక్షులు మమత,గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు కొండంత అండ సీఎం సహాయనిధి



నల్లబెల్లి,మే 19, ప్రభాతవార్త

అనారోగ్య బాధితులకు భుజం తట్టే విధంగా కొండంత అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయనిధి అని మండలంలోని రుద్రగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి పేర్కొన్నారు.మంగళవారం రుద్రగూడెం గ్రామానికి చెందిన అనారోగ్య బాధితులు ఇటీవల చికిత్స చేయించుకొని ఇంటికి తిరిగి రాగా వారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు కాగా ఆ చెక్కులను బాధ్యత కుటుంబాలకు తిరుపతి అందజేశారు.గ్రామానికి చెందిన పాకాల హేమలత,సునావత్ రాజేందర్,అజ్మీర కమలమ్మలకు ఈ చెక్కులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.గత ఏ ప్రభుత్వము చేయలేని విధంగా అనారోగ్య బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసే ఆ బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచే ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని వారు గుర్తు చేశారు.మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ పథకాలు అందచేయడమే దినికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మామిళ్ల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కరుణాకర్,మాజీ ఉపసర్పంచ్ బైకాని శివకోటి,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వక్కల అయ్యప్ప, కార్యదర్శి ఆకుల సందీప్,నాలుగో వార్డ్ సభ్యుడు అజ్మీర శ్రీలత రాజు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎలకలపల్లి చింటూ,మాజీ వార్డు సభ్యులు ఈర్ల సంధ్య అనిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంద లింగారెడ్డి, గోనెమోహన్ రెడ్డి,బాలరాజు, కరదేవల్లి జితేందర్,వక్కల రమేష్,యూత్ నాయకులు అంబరకొండ రాజు,గద్దల సురేష్,రమేష్, అజ్మీర రాజేందర్,శివ, సాయి, రవి,అనంతరెడ్డి, బిక్షపతి, సుభాష్,రవి,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్‌ల బందుకు సహకరించాలి





నల్లబెల్లి, మే 19, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా నేడు జరిగే భారత్ కెమిస్ట్స్ ( మెడికల్ షాపుల) బందును విజయవంతం చేయడంతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధికారులు సహకరించాలని నల్లబెల్లి మండల మెడికల్ షాపుల యజమానులు (కెమిస్ట్లు)కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ ముప్పుకృష్ణతోపాటు స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మెడికల్ షాప్ యజమానులు (కెమిస్టులు) మాట్లాడుతూ ఏఐఓసిడి ఆదేశాలకు అనుగుణంగా ఆన్లైన్ మెడిసిన్ సప్లై తో పాటు డిస్కౌంట్ ఫార్మా పేరుతో వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మెడిసిన్ కొనుగోలను ప్రభుత్వం వెంటనే నిషేధించాలని వారు కోరారు.కెమిస్ట్లు ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటున్న సంబంధిత శాఖ అధికారులు డిస్కౌంట్ సేల్స్ ఆన్లైన్ ద్వారా మెడిసిన్స్ తెప్పించుకోవడంపై ప్రిస్క్రిప్షన్ లేకుండా చేస్తున్న దందాలపై కన్నెత్తయిన చూడకపోవడం బాధాకరమన్నారు. యువతను మత్తు మందుకు బానిసలుగా మార్చే మందుల అక్రమ సరఫరా పై ప్రభుత్వం పూర్తిగా నిషేధించాలని అదేవిధంగా మన మనుగడ (ఫార్మసిస్టుల) ఫార్మసీ వ్యవస్థ పరిరక్షణ కోసం ముందుకు సాగాలని వారు కోరారు. ఎదేచ్చగా జరుగుతున్న మెడిసిన్ ఆన్లైన్ విక్రయాల వ్యవస్థను నిర్మూలించేందుకు నకిలీ నాసిరకం మందుల ప్రమాదాలను అరికట్టేందుకు. భారత్ కెమిస్ట్ ల బంధు కార్యక్రమం నేడు జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్లు రేవూరి నర్సింహారెడ్డి, ఎండి నన్నే సాహెబ్, నాగలి ప్రకాష్, గోనె చిరంజీవి,మామిండ్ల అమరేందర్,అనుముల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాల్‌నాయక్‌తండాలో వీది దీపాల ఏర్పాటు



చెన్నారావుపేట, మే 19, ప్రభాతవార్త

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో మంగళవారం వీది దీపాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని వాడ వాడన మరింత విద్యుత్ వెలుగులు కల్పించాలనే లక్ష్యంతో సర్పంచ్ లావుడ్య తిరుపతి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్తంభాలకు విద్యుత్ దీపాలు అమర్చారు. రానున్న రోజుల్లో తండాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గొడిశాల వికాస్‌గౌడ్, సిబ్బంది వీరు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దుగ్గొండి, మే 19, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని గిర్నిబావిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తన సొంత వాహనంలో కాశిబుగ్గ నుంచి నర్సంపేట వైపుకు వెళుతున్నాడన్నారు.ఈ క్రమంలో నర్సంపేట నుండి ధాన్యం లోడుతో లారీ వరంగల్ వెళుతుండన్నారు. మార్గమధ్యంలో గిర్నిబావి ప్రధాన రహదారిపై ప్రమాదవశాత్తు లారిని ఢీకొట్టారన్నారు. ఈ ఘటనలో వాహనం నడుపుతున్న నూదండ వరుణ్(34) అనే వ్యక్తి తీవ్రంగా గాయాలయ్యాయన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎంకు తరలించారన్నారు. చికిత్స మృతిచెందారన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి తెలిపారు.

## స్వీట్‌హౌజ్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ

చెన్నారావుపేట, మే 19, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో ఉన్నటువంటి స్వీట్ హౌజ్‌లను జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. స్వీట్ హౌజ్ నిర్వాహణ పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. స్వీట్ల తయారీలో నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయన్నారు. నియమ నిబంధనల మేరకే స్వీట్ హౌజ్‌లు నడుపాలన్నారు. కాలం చెల్లిన పదార్థాలు ఉంచకూడదన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. అంతరం సంబంధిత యజమానికి సంబంధిత పత్రాలు అందించారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరిన మోహిత్

నర్సంపేట,మే 19,ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గం చెందిన ఎండి మోహిన్,శనిగరపు రాజు హనంకొండ చందు హైదరాబాదులోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితమ్మ,పంజాల శ్రీరామ్ ఆధ్వర్యంలో సమక్షంలో తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్)లో తేదీ 18.5.2026 సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్)లో చేరడం జరిగింది.పార్టీ కార్యాలయంలో చేరడం జరిగింది. భవిష్యత్తులో పార్టీ నిబంధనలకు లోబడి పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలియజేశారు.ఈ చేరికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి నవీన చారికి,తడిగొప్పుల మల్లేశం,రాష్ట్ర జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నర్సంపేట నుండి యాదగిరిగుట్టకి బస్సు సర్వీస్ -డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

నర్సంపేట,మే 19,ప్రభాతవార్త



నర్సంపేట నుండి యాదగిరిగుట్టకి బస్సు సర్వీస్ ఉంటుందని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి ప్రముఖ పుణ్య క్షేత్రం యాదగిరిగుట్టకు 20/06/2026(బుధవారం )నుండి ప్రయాణికుల సౌకర్యం కొరకు ప్రతి రోజు ఉదయం 05.00గంటలకు, మధ్యాహ్నం 12.00గంటలకు ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీస్ ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఇట్టి సదావకాశాన్ని నర్సంపేట పట్టణ,పరిసర ప్రాంత ప్రయాణికులు వినియోగించుకోగలరని ఆమె తెలియజేశారు.

కాటారం వార్త

## 10 వైద్య శిబిరాలు, 20 పడకల ఆసుపత్రుల తనిఖీ

**భక్తులకు లోటు లేకుండా వైద్య సేవలు అందించాలని ఆదేశం**

**భక్తుల ఆరోగ్య భద్రతే ముఖ్యం**

**మందులు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచండి**

**కాళేశ్వరంలో పుష్కర ఏర్పాట్లను**

**పర్యవేక్షించిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ డైరెక్టర్**

మహదేవపూర్, మే 19, ప్రభాతవార్త



కాళేశ్వరంలో ఈ నెల 21 నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి మాత అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు అందించనున్న వైద్య సేవల ఏర్పాట్లను పర్యవేక్షి ంచడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ మంగళవారం కాళేశ్వరం ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 10 వైద్య శిబిరాలు మరియు 20 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన రెండు ఆసుపత్రులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు, హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం అధికారులు మరియు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ...సరస్వతి అంత్య పుష్కరాలకు భారీగా వచ్చే భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఎలాంటి లోటు లేకుండా సమగ్ర వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య శిబిరాలలో అవసరమైన మందులు, సిబ్బంది, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన తెలిపారు.

## నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త

ఫార్మసీ వ్యాపార గౌరవంను కాపాడటం, ప్రజారోగ్యంను రక్షించటం కోసం ఈనెల 20న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు వంగల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పీచర రామకృష్ణరావు, కోశాధికారి బండారి రమేష్ కోరారు. ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు వ్యాపార ప్రయోజనాల కోసం కాకుండా ప్రజారోగ్య పరిరక్షణ, చట్టబద్ధమైన ఔషధ పంపిణి వ్యవస్థ, రక్షణ, నకిలీ, అక్రమ మందుల విక్రయాల నివారణ కోసం ఈ బంద్ చేపట్టడం జరిగిందన్నారు. ఇది కేవలం ప్రజాహితం కోసం మాత్రమే అని ఎటువంటి ప్రయోజనాల కోసం చేపట్టికానందున ప్రజలు మద్దతు పలకాలని కోరారు. ప్రస్తుతం అన్‌లైన్ వేదికల ద్వారా నియంత్రణ లేని ఔషధ విక్రయాలు, నకిలీ ప్రిస్క్రిప్షన్స్, వైద్యుల పర్యవేక్షణ లేకుండా మందుల సరఫరా, అక్రమ మందుల విక్రయాలు జరుగుతున్నాయని దీంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతీనే అవకాశం ఉన్నందున ప్రజారోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాద్యక్షులు కూచన కిషన్‌ప్రసాద్, బండి రాములు, గాజుల శరత్‌బాబు, అనసూరి గణేష్, పెంట సదానందం, నవీన్, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పలిమెలకు బ్యాంక్ ఎప్పుడు ?

**55కిలోమీటర్ల ప్రయాణంతో**

**ప్రజల అవస్థలు!**

**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ**

**కోసం సర్పంచ్ జవ్వాజి**

**పుష్పలత వినతి**

పలిమెల, మే 19 ప్రభాత వార్త:

డిజిటల్ విప్లవంతో ప్రపంచమంతా అరచేతిలోకి వచ్చేసిందని చెప్పుకుంటున్నా... ఆ మండల ప్రజలకు మాత్రం చిన్న ఆర్థిక లావాదేవీ జరగాలన్నా రోజంతా ప్రయాణించక తప్పడం లేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండల ప్రజలు దశాబ్దాలుగా బ్యాంకింగ్ సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రమై ఉండి కూడా, ఇప్పటివరకు ఇక్కడ ఒక్క జాతీయ బ్యాంక్ గానీ, గ్రామీణ బ్యాంక్ శాఖ గానీ ఏర్పాటు కాకపోవడం గమనార్హం. ఫలితంగా చిన్న చిన్న ఆర్థిక అవసరాల కోసం సైతం స్థానిక ప్రజలు సుమారు 55 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.



**తీవ్ర ఇబ్బందుల్లో రైతులు, వృద్ధులు, మహిళలు**

బ్యాంకు లేకపోవడం వల్ల మండల పరిధిలోని వివిధ వర్గాల ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ప్రభుత్వం అందించే రైతు భరోసా, పీఎం కిసాన్ నిధులు డ్రా చేసుకోవాలన్నా, పంట రుణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నా రైతులు ఇతర పట్టణాలకు పరుగులు తీయాల్సి వస్తోంది. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ పొదుపు మొత్తాలను డిపాజిట్ చేయడానికి, బ్యాంక్ లింకేజీ రుణాల లావాదేవీల కోసం రోజంతా ప్రయాణంలోనే గడపాల్సి వస్తోంది. దీనివల్ల అటు సమయం, ఇటు కూలి డబ్బులు రెండూ వృథా అవుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసరా పెన్షన్లు తీసుకోవడానికి పండు ముసలివాళ్ళు, చేతకాని స్థితిలో ఉన్న వికలాంగులు సైతం కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి రావడం స్థానికంగా కలచివేస్తోంది.

**రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పణ**

ఈ తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలతతిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలోని రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాలపు ఇబ్బందులను ఆమె బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**అధికారుల సానుకూల స్పందన**

పలిమెల మండలంలో బ్యాంక్ ఏర్పాటు ప్రాధాన్యతను గుర్తించిన బ్యాంక్ ఉన్నతాధికారులు ఈ విషయమై సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు. త్వరలోనే ఇక్కడ నూతన శాఖను ఏర్పాటు చేసే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. దశాబ్దాల నాటి ఈ సమస్యకు త్వరలోనే మోక్షం లభిస్తుందని, దీనికి సహకరిస్తున్న సర్పంచ్ జవ్వాజి పుష్పలత - తిరుపతికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మహాముత్తారంలో బిఆర్ఎస్‌కు షాక్

**కాంగ్రెస్‌లో చేరిన గ్రామ కమిటీ అధ్యక్షుడు**

**కండువా కప్పి ఆహ్వానించిన**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

మహాముత్తారం, మే 19, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో భారత రాష్ట్ర సమితి పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. మండల కేంద్రానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరారు. మహ ముత్తారం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొడ్ల రామచంద్రం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపుల ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో వీరు అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నాయకులు ఈ సందర్భంగా ప్రకటించారు.



కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పంకెనలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల ప్రారంభం

**కొబ్బరికాయ కొట్టి పనులను**

**ప్రారంభించిన సర్పంచ్,**

**ఉపసర్పంచ్**

**మండలంలోనే మొదటి విగ్రహం**

**కావడంపై సర్వత్రా హర్షం**

పలిమెల, మే 19, ప్రభాత వార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో నవభారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని స్కూల్ సెంటర్ ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేయనున్న ఈ విగ్రహ నిర్మాణ పనులను పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం, ఉపసర్పంచ్ మేకల రాజమ్మ, వార్డు సభ్యులు మరియు కమిటీ నాయకులు కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**మండలంలోనే మొట్టమొదటి విగ్రహం**



ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు మాట్లాడుతూ.. పలిమెల మండలంలోనే మొట్టమొదటిసారిగా పంకెన గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరికీ హక్కులను, రిజర్వేషన్లను కల్పించి, నవభారత నిర్మాణానికి దిక్సూచిగా నిలిచిన మహనీయుడి విగ్రహాన్ని తమ గ్రామంలో ప్రతిష్ఠించుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. గ్రామ ప్రజలు, వివిధ ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**దాతల సహకారంతో త్వరగతిన పూర్తి చేస్తాం**

రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులను, ప్రజాప్రతినిధులను, దాతలను సంప్రదించి విరాళాలు సేకరిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గ్రామస్తుల పూర్తి సహకారంతో విగ్రహ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని, ఈ మహత్కార్యానికి అందరూ సహకరించాలని వారు కోరారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండటంపై స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి మధుసూదన్ రావు, వార్డు సభ్యులు ఎండీ దస్తగిరి, పాగె సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ కోడి శ్రీరామ్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాగె పొట్టయ్య, ఎంఎస్ఎస్ నాయకులు పాగె రాజయ్య, మాజీ సర్పంచ్ గుండ్లపల్లి రాజయ్య, ప్రముఖులు ఎర్ని తిరుపతి, ఎర్ని అంకయ్య, ఎర్ని శ్రీనివాస్ పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లురి మల్లయ్య, శేఖర్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు కల్లురి నాగయ్య, నేతకాని యూత్ నాయకులు పాగె సురేష్, బిడెం రమేష్, పాగె రమేష్, సుధీర్, నవదీప్, కేవీపీఎస్ నాయకులు దుర్గం తిరుపతి, పాగె సమ్మయ్య, చందా బుక్స్ ప్రచురణకర్త పత్రి రమేష్‌తో పాటు విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనాభా లెక్కల సేకరణపై ప్రజల్లో విస్తృత అవగాహన

**మర్రిగూడ,మే19,ప్రభాతవార్త:**
మర్రిగూడ మండలంలోని భారత జనగణన 2027పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార రథాన్ని మంగళవారం అధికారులు ప్రారంభించారు. మర్రిగూడ మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కార్యాలయమునందు ప్రచార వాహనాన్ని జెండాఊపి ప్రారంభించారు.ఈ ప్రచార రథం మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి,దేశంలోనే మొట్టమొదటిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న ఈ చారిత్రాత్మక జనగణన ప్రక్రియపై ప్రజలలో చైతన్యం కల్పించనుందని



తహసీల్దార్ తెలిపారు.పూర్తి డిజిటల్ రూపంలో కులగణనతో కూడిన జనాభా లెక్కల సేకరణ జరుగుతోందని అధికారులు తెలిపారు.మొదటిదశలో ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటినీ సందర్శించి గృహాల జాబితా నమోదు ప్రక్రియను చేపడతారని,కావున ప్రజలందరూ ఇళ్లకు వచ్చే సిబ్బందికి సరైన వివరాలు అందించి సహకరించాలని కోరారు. ప్రజలు ఎన్యుమరేటర్ల సహాయం లేకుండానే నేరుగా ప్రభుత్వ అధికారిక వెబ్‌పోర్టల్ ద్వారా తమ మొబైల్ లేదా కంప్యూటర్ల సహాయంతో సొంతంగా వివరాలనునమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలం లోని ప్రతి గ్రామంలో,ప్రతి ఇల్లు,ప్రతి వ్యక్తి వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా ప్రచారరథం ద్వారా విస్తృత మైక్ ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా జనగణన సిబ్బంది అడిగే 34 రకాల ప్రశ్నలకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించి దేశ ప్రగతికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిఎస్ఓ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

**మర్రిగూడ/గట్టుప్పల్,మే19,ప్రభాతవార్త:**
గట్టుప్పల్ మండల కేంద్రంలోపెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు.కార్యక్రమంలో నల్గొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ సందర్భంలో బిజెపి ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ధరలు పెంచుకుంటూ సామాన్య మానవుల నడ్డివిరుస్తూ సంపన్నుల కొమ్ముగాస్తు ఉన్నారని,ధరలు తగ్గించకుండా ప్రజలపై భారం మోపుతున్నారని అన్నారు.అనంతరం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా వారికిసిపిఎం గట్టుప్పల మండల కమిటీ వక్తాన మంగళవారం ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యం మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,సిపిఎం సీనియర్ నాయకులు చాపల మారయ్య,మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,పగిళ్ల శ్రీనివాస్,అచ్చిని



శ్రీనివాస్,టేకుమట్ల కృష్ణ,రావుల నరసింహ, కర్నాటి వెంకటేశం,పెదగాని నరసింహ, నాయకులు ఎండి రబ్బాని, జి.విశ్వనాథాచారి, దుబ్బాక శంకరయ్య,నల్లవెల్లి బిక్షం,వసుపుల చెన్నయ్య,కర్నాటి యాదయ్య,ఖమ్మం రాములమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ లో వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిష్కరించాలి

### కలెక్టర్ దివాకర

**నేలకొండపల్లి, మే 19 ప్రభాతవార్త:**
సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన ప్రతి ధరఖాస్తును వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆదేశించారు. పరిష్కారం కాని ప్రతి ధరఖాస్తుకు కారణంను ధరఖాస్తుదారుడికి తెలియజేస్తూ సమాచారం ఇవ్వాలని ఆయన చెప్పారు. ఇటీవల రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంలో నిర్వహించిన ప్రజాదర్బార్ ధరఖాస్తుల పరిష్కారం పై మంగళవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు రెవెన్యూ, ఇతర అధికారుల తో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అధికారులు పాజిటివ్ దృక్పదంతో పనిచేయాలని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలను నిత్యం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకోవద్దని ఆయన అధికారులను ఆదేశించారు. ఒకసారి కార్యాలయంలోకి వచ్చిన దరఖాస్తును పరిశీలించి పూర్తి చేసే అవకాశం ఉంటే చేయాలని, అవకాశం లేకపోతే అందుకు గల కారణాన్ని చూపి ధరఖాస్తుదారుడికి అర్థమయ్యే విధంగా చెప్పాలని అన్నారు. పదేపదే ప్రజలను ఆఫీసులో చుట్టూ తిప్పుకోకుండా చూడాలని ఆయన అధికారులకు చెప్పారు. భూభారతి, సాదా బైనామా ఇతర రెవెన్యూ సమస్యల పై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, చేపల చెరువులో కోళ్ల వ్యర్థాలు కలుపుతున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కొరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ చేపల చెరువులో కోళ్ల వ్యర్థాలు కలుపుతున్న నిర్వాహకుడి పై పబ్లిక్ న్యూసెన్స్ యాక్ట్ కేసు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి. రాంప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నేలకొండపల్లి, మే 19 ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్త కొత్తూరు గ్రామం నందు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యమకారులు తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కొరకు కమిటీ ఏర్పాటు చేయడం సంతోషదాయకమని అన్నారు. ఈ కమిటీ ఛైర్మన్ గా కే.కేశవరావు, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్ లతో కమిటీ



ఏర్పాటు చేయడం పట్ల ఆయన ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీ ద్వారా ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ద్వారా ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి 250 గజాల స్థలం, రూ. 25 వేలు పెన్షన్, హెల్త్ కార్డు, బస్ పాసు, ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులుమందటి వెంకటేశ్వర్లరావు, రాములు గగులోతు ఆంజనేయులు, సురగాని యాకయ్య, వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య పాల్గొన్నారు.

## ఇండ్ల గణన ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



**జనగామ టౌన్, మే 19 ప్రభాతవార్త :**
జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్లగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. మండలం పెద్ద పహాడ్, జనగామ మున్సిపాలిటీలోని 13వ వార్డులో జరుగుతున్న ఇండ్లగణన ప్రక్రియని మంగళవారం కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. కలెక్టర్ ఎన్యూమారేటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటింటిసర్వే సక్రమంగా, పారదర్శకంగా జరిగేలాచూడటం ఎన్యుమరేటర్ల ప్రధానబాధ్యత అని తెలిపారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం మొబైల్‌యాప్ ద్వారా స్పష్టమైన, కచ్చితమైన వివరాలను సేకరించాలాన్నారు. మొదటి దశలోమే 11వతేదీ నుంచి జూన్ 9వతేదీ వరకు ఇళ్లగణన నిర్వహిస్తారని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగాసేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్‌బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు.ప్రజలుకూడా ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు ఎలాంటి దాపరికం లేకుండా ఖచ్చితమైన సమాధానాలు చెప్పాలని, దీనివల్ల ప్రభుత్వానికి సరైన లెక్కలు అందుతాయన్నారు.

## జనగామ ఎంసీహెచ్‌లో హృదయవిదారక ఘటన..!

**జనగామ, మే 19 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని ఎంసీహెచ్ ఆస్పత్రిలో మానవత్వాన్ని కలచివేసే



ఘటన చోటుచేసుకుంది. ఆడ శిశువు జన్మించిందనే కారణంతో ఓ కుటుంబం నవజాత శిశువును ఆసుపత్రిలోనే వదిలేసివెళ్లిన సంఘటన మంగళవారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.వైద్యసిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, ప్రసవం అనంతరం తల్లి కుటుంబ సభ్యులు కొంతసేపటి వరకు ఆసుపత్రిలోనే ఉన్నారు. అనంతరం ఎవరికీ సమాచారం ఇవ్వకుండా అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. శిశువు ఏడుపు వినిపించడంతో సిబ్బంది పరిశీలించగా పసికందు ఒంటరిగా కనిపించింది. వెంటనే శిశువుకు అవసరమైన వైద్యసేవలు అందించి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారు.ఈ ఘటనపై ఆసుపత్రి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తూ ఆడపిల్ల కూడా కుటుంబానికి వరమే. ఇలాంటి ఘటనలు సమాజంలో ఇంకా లింగవివక్ష కొనసాగుతున్నదానికి నిదర్శనం అని పేర్కొన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదుచేసి శిశువును వదిలేసి వెళ్లిన వారికోసం విచారణ చేపట్టినట్లు సమాచారం. ప్రస్తుతం పసికందు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామికి ఘన స్వాగతం

**నేలకొండపల్లి, మే 19 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరంను మంగళవారం రాత్రి శ్రీకంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి సందర్శించారు. శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భక్త రామదాసు ధ్యాన మందిరం లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవతా మూర్తులకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, శ్రీ భక్త రామదాసు ఆడిటోరియం నందు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, భక్త రామదాసు విద్వత్ కళా పీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, హరి శ్రీనివాసరావు, కంచర్ల దేవిప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.**
**ఆదివాసీ పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన క్రిమినల్ కేసులు పెట్టాలి.**
**గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం.సాయి.**
**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి.**
**వలస గిరిజనేతరులు ఏజెన్సీ నుండి వెళ్ళిపోవాలని డిమాండ్..**
**ఎల్టిఆర్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్.**





**వెంకటాపురం ప్రభాత వార్త,మే19:** తలండి రాంబాబు పైన జరిగిన దాడి యావత్తు ఆదివాసీ జాతి పైన జరిగిన దాడిగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి పేర్కొన్నారు.. వెంకటాపురం గ్రామానికి చెందిన తలండి రాంబాబు అనే ఆదివాసీ ఇంట్లోకి పట్టపగలే వెళ్లి వలస గిరిజనేతరుడి అనుచరులు రాంబాబు పైన తన కూతుర్ల పైన ఆదివారం దాడి చేసినట్లు బాధితులు చెప్పినట్టు నర్సింహామూర్తి తెలిపారు. ఆదివారం సెలవు రోజు అని భావించి పక్క పథకం ప్రకారం ఆదివాసీల పైన దౌర్జన్యం చేసి దాడి చేయడం హేమ్మైన చర్య అన్నారు. ఆదివాసీ కుటుంబం పైన జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మంగళవారం మూడు వందల మంది తో ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించి రహదారి పై బైఠయించి . భారీ రాస్తారోకో నిర్వహించారు. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిపోయాయి.సీఐ ముత్యం రమేష్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు అక్కడికి చేరుకొని నిరసన కారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడం తో ఎమ్మార్వో వేణుగోపాల్, ఎంపీడీఓ జుమ్మి లాల్ వచ్చి సమస్య తెలుసుకొన్నారు. వలస గిరిజనేతరుడు కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని రెవిన్యూ డిపార్ట్మెంట్ స్వాధీనం చేసుకోవాలని , ఎల్ టి ఆర్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో ని కోరారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బట్టల షాప్ ని తక్షణమే సీజ్ చేయాలని, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే మీరు ఏమి చేస్తున్నారని ఎంపీడీఓ జుమ్మి లాల్ ని నిలదీశారు. తలండి రాంబాబు పైన దాడి చేసిన వలస గిరిజనేతరుడి పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ తో పాటు క్రిమినల్ కేసులు బనాయించాలని పోలీస్ వారిని కోరినారు. గిరిజనుడు అయిన తలండి రాంబాబు ఎటువంటి హాని కలిగించిన మరిన్ని కేసులు పెడతామని, ఇప్పటికే దాడికి పాల్పడ్డ వారి పైన కేసులు పెట్టినట్టు పోలీస్ వారు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలస గిరిజనేతరుడు అయిన రాజమోళి ఎటువంటి అనుమతులు లేని అక్రమ వ్యాపారాలను తక్షణమే సీజ్ చేయాలని పెద్ద ఎత్తున ఆదివాసీలు నినాదాలు చేశారు. మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన గిరిజనేతరులు ఈ ప్రాంతంలో అక్రమ వ్యాపారాలు చేసి ఆది వాసీలను దోచుకుంటున్నారని వారు అన్నారు. అక్రమ చొరబాటు దారుల ఆగడాలు రోజు రోజుకు మితి మీరుతున్నాయని అన్నారు. అధికార పార్టీ అండతో మదమెక్కి ఆదివాసీ కుటుంబం పైన దాడికి తెగపడ్డారని మండిపడ్డారు. 1970 తర్వాత ఏజెన్సీ కి వలస వచ్చిన గిరిజనేతరులను గుర్తించి తమ ప్రాంతాలకు ప్రభుత్వం పంపించాలని ప్రభుత్వాన్ని కోరినారు. వలస ఆదివాసీల వల్ల ఐదో షెడ్యూల్ ప్రమాదం లో పడినట్టు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని కోరినారు. వలస గిరిజనేతరులు స్థానిక ఆదివాసీల పైన పెత్తనం చెలయిస్తున్నారని మండిపడ్డారు. వలస వాదులు ఏజెన్సీ వదిలి వెళ్లిపోవాలని అన్నారు. రాజకీయ పార్టీల అండతో వలసవాదులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ జిల్లా నాయకులు కుంజ మహేష్, జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు, వాసం నారాయణ, ఇర్ప బాబు, శివ, మండల నాయకులు ఉపసర్పంచ్ కంతి శంకర్, పాయం కిరణ్, మహిళా నాయకులు ముర్రం రామలక్ష్మి, పద్మ, రెండు మండలాల ఆదివాసీలు పాల్గొన్నారు..

## బొప్పారంలో తీరిన తాగునీటి కష్టాలు

**కొత్త బోరు మోటార్‌ను ప్రారంభించిన సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి...**
**వేసవి తాగునీటి కొరతకు శాశ్వత పరిష్కారం...**
**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు....**



**కాటారం, మే 19, ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి కాలంలో గ్రామంలో ఏర్పడిన తాగునీటి ఎద్దడిని నివారించేందుకు చిదినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొప్పారం గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. బొప్పారం గ్రామంలోని పట్టి బాలయ్య ఇంటి సమీపంలో ఉన్న బోరుబావికి కొత్త మోటారును బిగించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో చిదినేపల్లి గౌరవ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన కొత్తగా ఏర్పాటు చేసిన మోటారుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి అధికారికంగా మోటారును ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వేసవి కాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ మొదటి ప్రాధాన్యత అని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా నీటి కొరత ఏర్పడిన వెంటనే స్పందించి, కొత్త మోటార్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా గ్రామంలో ఎలాంటి నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. నీటిని వృథా చేయకుండా ప్రజలందరూ పొదుపుగా వాడుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, ప్రముఖులు మంతెన రాజయ్య, అక్కపాక వెంకటేష్, గడ్డం సంజీవ్, పట్టి బాలయ్య, పట్టి రాజయ్య, దొంగిరి రాజయ్యలతో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోరు మోటార్ ప్రారంభమై నీరు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రేవంతన్న అభయహస్తం జీవిత భీమా ప్రారంభం

**మంగపేట మే19, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి ఇంటికీ రూపాయలు 5లక్షల ఇందిరమ్మ బీమా ధీమా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో మన ములుగు ఆడబిడ్డ మంత్రి సీతక్క అక్క చొరవతోజూన్ 2 నుంచి సార్వత్రిక జీవిత బీమా ప్రారంభం అవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి రూపాయలు5 లక్షల జీవిత బీమా సౌకర్యం ఉచితం కుటుంబ పెద్దకు ఏమైనా జరిగితే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా బీ ఆర్ ఎస్ హయాంలో బీమా లేదు, భరోసా లేదు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో ప్రతి ఇంటికి రూపాయలు5 లక్షల ధీమా జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవం పేదోడి జీవితంలో కొత్త వెలుగు..నింపుతుంది.



# ములుగు వార్త

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డులు

**జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు.**
**నిష్పక్షపాతంగా - పారదర్శకంగా అక్రెడిటేషన్ ప్రక్రియ నిర్వహించాలి.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే19:** జిల్లాలో అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అక్రెడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అక్రెడిటేషన్ దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించారు.ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నూతన అక్రెడిటేషన్ మార్గదర్శకాలపై సమగ్రంగా చర్చించిన కలెక్టర్, ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని పరిగణనలోకి తీసుకుని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేలా చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక భూమిక పోషిస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫీక్, డీఎంఏసీ కమిటీ సభ్యులు ఎం.డి. షఫీ అహ్మద్, గడ్డం దేవేందర్, బి. పృథ్వీరాజ్, బండారి లక్ష్మణ్, ఎం.డి. అబ్దుల్ గఫార్, చుంచు రవి, కే. రాజేష్, వడ్లకొండ వీరయ్య, బి. అశోక్, జూనియర్ అసిస్టెంట్ కొత్తపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

**-- వి. ప్రణవ్ బాబు**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



ప్రతిరోజు సమస్యలను వెలికి తీస్తూ... ప్రజల కోసం నిలబడుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హుజురా బాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళ వారం హుజురా బాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లో మీడియా సర్వసభ్య సమావేశం జరిగింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చిర్ర సుదర్శన్ కుటుంబానికి ప్రమాద బీమా పోస్టల్ బాండ్ ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ బాండ్ ను బాధిత కుటుంబానికి అందజేశారు. హుజురాబాద్ పట్టణంలోని వివిధ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య విషయంలో ముందు ఉంటామని, తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన వారికి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు కేటాయింపు చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి రవీందర్, కౌన్సిలర్లు సొల్లు సునీత, మొగిలి, సమ్మయ్య, జర్నలిస్టులు, నాయకులు పాల్గొన్నారు.

# వరిగడ్డి దహనం వద్దు

**నేల తల్లికి శాపం**

**గడ్డి తగలబడితే భూసారం నాశనం పర్యావరణానికి ముప్పు**

**రైతులు అవగాహన పెంచుకోవాలి**

**ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై చర్యలు తప్పవు**

**ఎస్ ఐ తాజుద్దీన్.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పంట పొలాల్లో వరి కోత పూర్తయిన అనంతరం మిగిలిపోయిన వరి గడ్డి దహనం వద్దని, నేల తల్లికి శాపంని, గడ్డి తగలబడితే భూసారం నాశనం అవుతుందని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, తగలబెట్టడం తో అనేక నష్టాలు సంభవిస్తాయినీ పస్రా ఎస్సై తాజుద్దీన్ ఉన్నారు. మండ్నలలో మంగళవారం పలువురి రైతుల పంట పొలాలను సందర్శించారు. రైతుల తో మాట్లాడుతూ పంట పొలంలో వరి గడ్డి తగల పెట్టడం తో జరిగే ప్రమాదాలు రైతుల కు వివరించి.అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా కనిపిస్తున్నది. అన్నారు.అయితే ఈ చర్య వల్ల పర్యావరణానికి, భూమి సారానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం జరుగుతోందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అని తెలిపారు. వరి



గడ్డిని కాల్చివేయడం వల్ల భూమిలో ఉండే సహజ సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశించి నేల సారం తగ్గిపోతుంది. దీంతో తదుపరి పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా పొలాల్లో ఉండే పురుగులకు మేలు చేసే జీవులు కూడా అగ్నికి ఆహుతి అవుతాయి. గడ్డి తగలబెట్టడం వల్ల భారీగా పొగ వ్యాపించి వాయు కాలుష్యం పెరుగుతుంది. ఈ పొగ కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి మండుట, అలర్జీ వంటి ఆరోగ్య సమస్యలు ప్రజల్లో పెరుగుతున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే అగ్ని అదుపు తప్పి సమీపంలోని ఇతర పంట పొలాలు, చెట్లు, విద్యుత్ తీగలు దగ్ధమయ్యే ప్రమాదం కూడా ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొన్నిసార్లు రోడ్లపై పొగ కమ్ముకోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశమూ ఉంటుంది. వరి గడ్డిని కాల్చివేయకుండా పశువుల మేతగా, సేంద్రియ ఎరువుల తయారీలో, బయో కంపోస్ట్ కోసం వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది. అని ప్రతి రైతు అధికారుల సూచనలు సలహాలు తీసుకుని పాటించాలి అన్నారు. రైతులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రమాదాలకు కారణమవుతున్న వారి పై చర్యలు తప్పవు ప్రమాదాలకు కారణమవుతున్న వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందినీ హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పసర గ్రామానికి మోక్షమెప్పుడు..?

**బస్టాండ్ లేక నరకయాతన పడుతున్న ప్రయాణికులు ఇబ్బంది**

**పడుతున్న ప్రయాణికులను చూసి,పసర ఎస్.ఐ. ఏర్పాట్లు చేసే**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామ ప్రజలు రవాణా కష్టాలతో సతమతమవుతున్నారు. గ్రామానికి సరైన బస్టాండ్ లేకపోవడంతో ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం ఉన్న బస్టాప్ నామమాత్రంగా ఉంది. ఈ క్రమంలోపసర ఎస్ఐ తాజుద్దీన్ గత రెండు నెలల క్రితం రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో తరస పడ్డ ప్రయాణికులను వివరాలు తెలుసుకొని, సుమారుగా టైం 12:00 సమయం అవుతుంది మీరు ఇక్కడ ఎందుకు ఉన్నారని అడగగా ఆ క్రమంలో ప్రయాణికులు బస్టాండ్ లేక చౌరస్తాలో ఉన్నామని ఎస్ఐ కి గుర్తు చేశారు. స్థానిక ఎస్ఐ స్పందించి మరునాడు బస్టాండ్ కు సంబంధించి వివరాలు తెలుసుకొని గతంలో ఉన్న 163 జాతీయ రహదారి, వెంట ఉన్న బస్టాండ్ ను తీసివేయడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని, వెంటనే బస్టాండ్ ను ఏర్పాటు చేసి, నిరంతరం విద్యుత్ ఉండేలాగా, ఏర్పాట్లు చేశారు. కనీసం నీడ కోసం ఓ షెల్టర్ కూడా లేదు. దీంతో మండుటెండలో, కుండపోత వర్షంలో ప్రయాణికులు రోడ్డు పక్కనే నిలబడాల్సిన దుస్థితి. వృద్ధులు, గర్భిణులు, చిన్నపిల్లలతో ప్రయాణించే మహిళలు గంటల తరబడి నిలబడలేక అవస్థలు పడుతున్నారు.సౌకర్యాల లేమి గ్రామంలో కూర్చో వడానికి బెంచీలు లేవు, మహిళలకు, పురుషులకు ప్రత్యేక మరుగుదొడ్లు లేవు. రాత్రి వేళల్లో లైటింగ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. బస్సు టైమింగ్స్ తెలిపే బోర్డు కూడా




లేకపోవడంతో ఏ బస్సు ఎప్పుడు వస్తుందో తెలియక గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.విద్యార్థులకు శాపంగా మారిన స్టాప్పసర నుండి చల్వాయి మోడల్ స్కూల్, ములుగుకు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజూ ఈ స్టాప్‌లోనే బస్సు కోసం ఎదురుచూస్తున్నారు. వర్షం వస్తే పుస్తకాలు తడిసిపోతున్నాయని, ఎండకు నీరసించిపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల డిమాండ్"మా గ్రామం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. చుట్టుపక్కల 46 గ్రామాలకు ఇదే కేంద్రం. కానీ ఒక మంచి బస్టాండ్ లేదు. వెంటనే పెద్ద బస్టాండ్ నిర్మించి, అన్ని సౌకర్యాలు కల్పించాలి" అని గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికే పలుమార్లు అధికారులకు, స్థానిక మంత్రి దృష్టి కూడా తీసుకువెళ్లేమని, మంత్రి కూడా బస్టాండ్ విషయంలో స్పందించారని విశ్వసనీయ సమాచారం.. ములుగు లాగానే, పసర గ్రామానికి అన్ని హంగులతో కూడిన పెద్ద బస్టాండ్ మంజూరు చేయాలనిపసర ప్రజలు కోరుతున్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మొక్కలు నాటిన పిఓ

**ప్రభాతవార్త ఏటూరునాగారం మే 19:**

ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ఆధ్వర్యంలో జనజాతీయ గరిమ ఉత్సవ్ సందర్భంగా మంగళవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వాత్సల్ టోప్పో, ఐఏఎస్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం పీఎం జనజాతీయ గరిమ ఉత్సవ్ 2026కి సంబంధించిన ప్లాంటేషన్ డ్రైవ్ మరియు హెల్త్ స్క్రీనింగ్ యాక్టివిటీ క్యాంపు మరియు షీ టీమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (జి) ఐటిడిఎ కె.నాగోరావు, జిల్లా కోఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ జగదీష్, స్టాటిస్టికల్ ఆఫీసర్ / అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఐటిడిఎ ఎం. రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ సిహెచ్‌సి డాక్టర్ ఎం. సురేష్, వైద్య అధికారులు, పోలీసు అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఏటూరునాగారం వార్త

# లారీలు రాక రామానుజాపూర్ , పాలంపేట రైతుల ఇక్కట్లు

**ధాన్యం తరలింపుకు ట్రాక్టర్లే దిక్కు**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** మిల్లులకు ధాన్యం తరలింపులో ఆలస్యంతో పాటు కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు పేరుకుపోయి ధాన్యం తరలింపు ఖర్చులు తామే భరిస్తున్నామని మండలంలోని రామంజపూర్ ,పాలంపేట రైతులు వాపోతున్నారు. రామానుజాపూర్, పాలంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వింత పరిస్థితి నెలకొనడంతో కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జాప్యం జరుగుతున్నదని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం తరలించడానికి లారీలు రాకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందుతున్నారు. గత్యంతరం లేక ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నారు. ధాన్యం రవాణా ఖర్చులను రైతుల భరించాలని కొనుగోలు కేంద్రాల నిర్వహ కులు తెగేసి చెప్పడంతో. లారీలు రాకపోవడం వలన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు పేరుకుపోయాయి. అకాల వర్షాలు కురిసినట్లయితే ఆరుగాలం పండించిన ధాన్యం చేతికి రాకుండా పోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రామప్ప ఆయకట్టు లో ఎక్కువ వరి సాగు రామానుజాపురం, పాలంపేట శివారులోనే ఉండడం ఉండటంతో సేకరించిన ధాన్యానికి సరిపడా లారీలను పంపించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు.

# హత్యా యత్నం కేసులో నిందితుడి అరెస్ట్

**హసన్ పర్తి, మే 19, ప్రభాతవార్త.**

అత్యాయత్నం కేసులో భంగపహాడ్ గ్రామానికి చెందిన గుండెబోయిన రాకేష్ ను మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ మహేందర్ తెలిపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు గుండె బోయిన రాకేష్ తండ్రి వెంకటేష్, వయస్సు: 25 సంవత్సరాలు కులం: యాదవ, వృత్తి: కూలీ , నివాసం వంగపహాడ్ గ్రామము, హసన్ పర్తి మండలం, హనుమకొండ జిల్లాకు చెందిన రాకేష్ అను వ్యక్తి డిగ్రీ ఫెయిల్ అయ్యి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటూ మద్యం, జల్సా లకు అలవాటు పడి, నిందితుని ఇంటికి కొద్ది దూరం లో నివసించే కోరే కుమారస్వామి అనే వ్యక్తి కుటుంబం తో తరుచుగా గొడవలు పడుతూ వారిపై పగ పెంచుకొని ఎలాగైనా చంపాలనే ఉద్దేశం తో నిందితుని ఇంట్లో రెండు కత్తులు దాచిపెట్టి అవకాశం కోసం ఎదురు చూస్తూ, వంగపహాడ్ గ్రామంలో కురుమ కుల సంఘం అద్వర్యం లో కురుమ కులస్తులు భీరన్న స్వామి కళ్యాణం ఉత్సవాలు జరుగుతుండగా ఆదివారం 17వ తేదీన రాత్రి 7.30 గంటలకు కోరే కుమారస్వామి ఇంటి వద్ద అతని బంధువులు కుటుంబ సభ్యులు భోజనాలు చేస్తుండగా నిందితుడు వారి ఇంటి వద్దకు వెళ్లి మద్యం సేవిస్తూ కుమారస్వామి కొడుకు ఋషికేశ్ తో గొడవ పడి బీరు సీసా తో దాడి చేసి అడ్డు వెళ్ళిన కోరే కుమారస్వామి అతని బంధువు పై కతులతో దాడి చేసి చంపాలని ప్రయత్నం చేయగా, నిందితుని పై హత్యా యత్నం కేసు నమోదు పోలీసులు తెలిపారు. గతంలో కూడా నిందితుడు రాకేశ్ పైన రెండు కెసులు ఉన్నాయి. నిందితుడిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు హసన్ పర్తి ఇన్స్పెక్టర్ ఏ. మహేందర్ తెలిపాడు. మండల ప్రజలు ముఖ్యంగా గ యువత ఎలాంటి చట్ట వ్యతిరేక పనులు చేయకుండా సత్ప్రవర్తన తో ఉండాలని, ఒకవేళ ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హసన్ పర్తి ఇన్స్పెక్టర్ మహేందర్ తెలిపాడు.

# రాష్ట్రంలో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి, అమలు చేయాలి

### పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావువరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి కి పి.డి.ఎస్.యు.వినతి

**మే 19, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్**

:మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) వరంగల్‌హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ బాలసముద్రంలో గల వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ ( హైస్కూల్స్ కాలేజీ ) విద్యాసంస్థల యాజమాన్యాలు సామాన్య, మధ్యతరగతి ప్రజల అమాయకత్వాన్ని, ఆశలను, ఆసరాగా చేసుకుని అడ్డు అదుపు లేకుండా, రకరకాల పేర్లతో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యారంగాన్ని వ్యాపారమయంగా మార్చి వేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసం, ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తూన్న ఫీజుల భారాన్ని మోయలేక ఉన్న కొద్దిపాటి ఆస్తిపాస్తులను సైతం అమ్ముకుంటూ ఆర్థికంగా, మానసికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి అదనపు సెక్షన్లు, బ్రాంచ్ లు నెలకొల్పుకుంటున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా వారి ఫీజుల దోపిడీకి కొమ్ముకాస్తూన్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నుండి ప్రజలను రక్షించాలని కోరారు. ప్రతినిధి బృందంతో వరంగల్ పశ్చిమ




ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఫీజుల భారం తొలగించేందుకు, విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కమిటీని వేశారని గుర్తు చేశారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థుల చదువుల కొనసాగింపు కు ఫీజులు భారం కాకుండా చూసిన చరిత్ర ప్రజలందరూ ఎప్పటికీ మర్చిపోలేరని గుర్తు చేశారు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ఫీజుల భారంతో ఆర్థికంగా చితికి పోతున్న విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా త్వరలోనే ప్రజలందరికీ ఫీజుల భారం నుండి విముక్తి కలిగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని చదువుల కొనసాగింపు విషయములో ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు వరంగల్ హనుమకొండ జిల్లాల అధ్యక్షులు బోయినపల్లి అజయ్ జిల్లా ఉపాధ్యక్షులు పి అనూష జిల్లా నాయకులు వంశీ, డి వినయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు




# పాడి పరిశ్రమ అభివృద్ధికి రైతుల సమన్వయం అవసరం

### సర్పంచ్ గుంటిపల్లి రేణుక



**ధర్మసాగర్, మే 19 (ప్రభాతవార్త):**

పాడి పరిశ్రమ అభివృద్ధితో రైతులకు అదనపు ఆదాయం కల్పించడమే లక్ష్యమని ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు. మంగళవారం ముప్పారం నారాయణగిరి గ్రామ రైతులతో స్థానిక కస్తూరిబా పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు.రైతులను సహకార సంఘాలుగా ఏర్పాటు చేసి సబ్సిడీపై బ్యాంకు రుణాల ద్వారా ఆవులు, గేదెల కొనుగోలు, షెడ్ల నిర్మాణానికి సహాయం అందించనున్నట్లు తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి వివిధ ప్రాంతాల్లో అధ్యయనం చేస్తున్నామని,రైతులు అవగాహనతో ముందుకు వస్తే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్,మాజీ సర్పంచ్ గొల్లపల్లి వెంకట్రాజం, మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్,పారిశ్రామికవేత్త బిరుదురాజు కాంతం రాజు, డైరీ ప్రతినిధి సుబ్రమణ్యం,వార్డు సభ్యులు శ్రీమతి శోభా మల్లయ్య,గడ్డం గణేష్,కందుకూరి విజయ్ చందర్,చిట్యాల భరత్ తదితరులతో పాటు రెండు గ్రామాల నుంచి సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

# ఆర్టిసి ఎండి ని కలిసిన ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

**మే 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:మంగళవారం టిజిఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డిని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కమిటీ పరిచయ కార్యక్రమం జరిగిందని డిప్యూటీ జనరల్ సెక్రెటరీ (అడ్మినిస్ట్రేషన్) గడ్డం తిరుపతి స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దుబ్బాక యాదయ్య, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంఠం కృష్ణ, రాష్ట్ర చైర్మన్ ముని రాములు ,రాష్ట్ర అడ్వైజర్ థామస్ రావు ,సుభాష్ ,రాష్ట్ర కోశాధికారి లాలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి పాకాల ప్రభాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు,రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ (అడ్మినిస్ట్రేషన్,) గడ్డం తిరుపతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి సరేలా లలిత, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ (ఆర్గనైజేషన్) ఆనందం ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కరిక సత్యనారాయణ ,రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ బట్టు స్వామి , హైదరాబాద్ రీజినల్ ప్రెసిడెంట్ సెక్రెటరీ ఏర్పుల వెంకట్, గంగయ్య సికింద్రాబాద్ రీజినల్ ప్రెసిడెంట్ సెక్రటరీలు రామచందర్, నరసింహారావు, కరీంనగర్ రీజినల్ సెక్రెటరీ దొంతి రాజయ్య, స్టేట్ కమిటీ మెంబర్స్ పిఎస్ రాజు, సికింద్రాబాద్ రీజియన్ సహాయ కార్యదర్శి జె మాలి రాష్ట్ర కమిటీ మహిళా నాయకులు ఎస్ నిర్మల, విజయకృష్ణ, సివి



రావు, ఖమ్మం రీజినల్ ప్రెసిడెంట్ సెక్రటరీ లు కృష్ణ, నాగయ్యలు , రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ మెంబర్స్ మరియు రీజినల్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కంటం కృష్ణ మేనేజింగ్ డైరెక్టర్ తో మాట్లాడుతూ మాట్లాడుతూ 2409/90 మెర్జ్ 1068/13 నెంబరు కలిగిన ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గత 36 సంవత్సరాల నుండి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రతినిత్యం వహిస్తూ ఉన్నది కనుక తమ కమిటీని సహృదయంతో ఆదరించి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది అని అన్నారు. మరియు టీవీఎస్ ఆర్టీసీలో ఏకైక ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యొక్క 2409/90 మెర్జ్ 1068/13 రిజిస్ట్రేషన్ నెంబర్ మాత్రమేనని మేనేజింగ్ డైరెక్టర్ కి తెలియజేయడం జరిగింది అని అన్నారు

# పీడిత ప్రజల విముక్తికై పోరాడిన ఆదర్శమూర్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

**మే 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**




:సిపిఎం పార్టీ నిర్మాత పుచ్చల పల్లి సుందరయ్య 41వ వర్ధంతి ని సిపిఎం నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జ్యోతి బస్ నగర్ ఫేస్ టు లో సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి మాట్లాడుతూ.....కార్మికులను ,పేదలను దోపిడీకి గురిచేస్తున్న పెట్టుబడి దారి వ్యవస్థను కూల్చి సామాజిక ఆర్థిక దోపిడీ అంతంకై పోరాడి సోషలిజం స్థాపించడమే సుందరయ్య కీ ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. భారత దేశంలో సంపద కొంతమంది దగ్గర పోగుబడుతున్నది, 90 శాతం మంది పేదలుగా నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారు . నిరుద్యోగ సైన్యం పెంచి పోషించే వ్యవస్థ పెట్టుబడిదారి వ్యవస్థ అన్నారు. మహిళాలను ఆటబొమ్మలుగా చూయించేది ,అత్యాచారాలు జరగడం సహజమే అనే ధోరణి ఈ వ్యవస్థలో ఉందన్నారు. కులం ,మతం పేరుతో సమాజాన్ని నిలువున చీల్చింది పెట్టుబడి దారి వ్యవస్థ అని మండి పడ్డారు. పెట్రోల్, డీజిల్, ఆదాచేయండి, బంగారం కొనుగోలు చేయకండి అంటూ స్వయానా ప్రధాని ప్రచారం చేయడం వెనుక దాగివున్న ఉన్న అసలు రహస్యం దేశంలోని సంక్షోభమే అన్నారు .పెట్టుబడిదారి వ్యవస్థ ఆర్థిక అసమానతలు సామజిక ,రాజకీయ అసమానతలు పెంచి పోషించే దుర్మార్గపు వ్యవస్థ అన్నారు. ఈ వ్యవస్థ మార్పుకోసం నేటి యువత,కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సుందరయ్య స్ఫూర్తితో సిద్ధం కావాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్, మండల కమిటీ సభ్యులు అడప తార నవీన్ అభిరామ్పాల్గొన్నారు

# దామెర మండలంలో సర్పంచుల సమావేశం

**హదామెర, మే 19, ప్రభాతవార్త**

దామెర మండల తహశీల్దార్ కార్యాలయంలో ఈరోజు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై సమావేశంలో చర్చించారు.సమావేశంలో ప్రధానంగా జనగణన (సెన్సస్ ) కార్యక్రమ నిర్వహణపై అధికారుల ద్వారా దిశానిర్దేశం చేయబడింది. గ్రామాలలో ఖచ్చితమైన సమాచార సేకరణకు సర్పంచులు చురుకుగా సహకరించాలని సూచించారు. అలాగే ఎస్ఐర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ) అమలు విధానం, దాని ప్రాధాన్యతపై సవివరంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ ) నారాయణ , దామెర తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి , మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు హాజరై సమావేశంలో పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ జనగణన ప్రక్రియ దేశాభివృద్ధికి కీలకమని, గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా ఎస్ ఐ ర్ అమలులో పారదర్శకత పాటిస్తూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సమావేశం అనంతరం సర్పంచులు గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు

# గర్భగుడితాళాలు పగులగొట్టి చోరీ

### రూ.2.37 లక్షల విలువైన వెండి వస్తువుల అపహర

**ఆత్మకూరు ప్రభాతవార్త మే 19:**

మండలంలోని గుడెప్పాడు గ్రామంలో జాతీయ రహదారి-163 పక్కన ఉన్న శ్రీ రామాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆలయ గర్భగుడి తాళాలు పగులగొట్టి రూ.2.37 లక్షల విలువైన వెండి వస్తువులు అపహరించినట్లు పోలీసులు తెలిపారు. ఆత్మకూరు సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం సాయంత్రం ఆలయ పూజారి ఆరుట్ల కేశవమూర్తి ప్రతిరోజులాగే పూజా కార్యక్రమాలు ముగించి ఆలయానికి తాళాలు వేసి వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో గ్రామపంచాయతీ సిబ్బంది నీటి సరఫరా పనుల కోసం వెళ్తుండగా ఆలయంలో లైట్లు ఆఫ్ చేసి ఉండటాన్ని గమనించి అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే ఆలయ చైర్మన్ కందికొండ రఘుపతికి సమాచారం అందించగా, ఆలయ కమిటీ సభ్యులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ క్రమంలో గర్భగుడి తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. అనంతరం ఆలయంలో పరిశీలించగా రెండు వెండి శటగోపాలు, రెండు వెండి ప్లేట్లు, ఒక వెండి గదా, ఒక వెండి గిన్నె, ఒక వెండి స్పూన్ కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న ఆత్మకూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. చోరీకి గురైన వెండి వస్తువుల విలువ సుమారు రూ.2,37,600 ఉంటుందని పోలీసులు వెల్లడించారు

# చరిత్ర,సంస్కృతి పై అవగాహన పెంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ సిటి మే19 ప్రభాతవార్త

చరిత్ర,సంస్కృతి పై యువత అవగాహన పెంచుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ లోని పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్(లోకల్ బాడీ)వైవీ గణేష్, జడ్పీ సీఈవో రాంరెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీ బాలకృష్ణ, పురావస్తు శాఖ ఏడీ బుజ్జి, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి అనిల్ తదితర సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన వారసత్వ సంపదను పరిరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలను ప్రజలకు చేరువ చేయడంలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని, యువత సామాజిక చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,

## వరంగల్ వార్త

## వర్ధన్నపేట మండల ఉపసర్పంచుల ఫోరమ్ నూతన కార్యవర్గం ఎన్నిక



వర్ధన్నపేట/మే 19 ప్రభాతవార్త

వర్ధన్నపేట మండల పరిధిలోని 18 గ్రామాల ఉపసర్పంచులు మంగళవారం వర్ధన్నపేటలో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మండల ఉపసర్పంచుల సంఘం (ఫోరమ్) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షులుగా కట్ర్యాల గ్రామ ఉపసర్పంచ్ నాంపల్లి రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా మ్యాకల దేవేందర్, భూక్య తిరుపతి, మండల కార్యదర్శిగా ఆగపాటి రాజు, ప్రధాన కార్యదర్శిగా మంద రవి, కోశాధికారిగా మెరుగు రమేష్, సలహాదారుగా సంకినేని గంగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు కుళ్ల రాజేష్, గొలుసుల మహేందర్, ఎస్.కె. మదార్, బుక్య బుజ్జి, చోల్లేటి యాదగిరి, చెన్ని ఎల్లయ్య, సొల్తి స్రవంతి, అరుణ్ స్రవంతి, కునూర్ సుదర్శన్, జోగుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్షుడు రవి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి, ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు.

## నల్లబెల్లి అభివృద్ధిపై మంత్రులను మర్యాపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేసిన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్

వర్ధన్నపేట/మే 19 ప్రభాతవార్త



నల్లబెల్లి గ్రామ అభివృద్ధే లక్ష ్యంతో, గ్రామానికి సంబంధించిన పలు కీలక అంశాలపై రాష్ట్ర మంత్రులను నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి, ఆమె వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంపై చర్చించారు. రెండో విడతలో చేపట్టనున్న ఇళ్ల మంజూరులో నల్లబెల్లి గ్రామానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు ఎక్కువ సంఖ్యలో ఇళ్లు కేటాయించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్‌తో జక్కి అనిత శ్రీకాంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రితో కూలంకషంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ, నల్లబెల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో గ్రామ ప్రజల సంక్షేమం కోసం, మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి అవసరమైన నిధులు, పథకాలను మంత్రుల సహకారంతో సాధిస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## ఇంటి స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

ప్రభాతవార్త పర్వతగిరి :



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి అర్హులైన పేద ప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారికి మంగళవారం రోజున ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేయమైనది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో ఇంటి స్థలాల కోసం వడ్లకొండ గ్రామంలో సర్వేనెంబర్ 432 లో(3.31) మూడెకరాల మూపై ఒక గుంట భూమిని ప్రభుత్వం కొనుగోలు చేయనైనది ఇట్టి భూమిని వడ్లకొండ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇంటి స్థలాల కోసం కేటాయించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రంలో కోరనైనది ఈ కార్యక్రమంలో రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్. తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో.కన్వీనర్ జంగిలి భాస్కర్. వడ్లకొండ గ్రామ 3.వ వార్డు మెంబర్ రావుల యాక లక్ష్మి ్మ. నరకుడు సుభద్ర. తదితరులు పాల్గొన్నారు

## వర్ధన్నపేటలో ఘనంగా దుర్గమ్మ బోనాల పండుగ

### పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్/మే 19 ప్రభాతవార్త



వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు, డీసీ తండాలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ దేవాలయంలో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు. డీసీ తండా వాసులు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి, తమ మొక్కులను చెల్లించారు. మహిళల కోలాటాలు, డప్పు వాయిద్యాలతో తండా అంతా పండుగ వాతావరణం నెలకొంది. తండా వాసులకు , భక్తులందరికీ ఎమ్మెల్యే పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన పండుగలను ఘనంగా జరుపుకోవడం మన బాధ్యత. డీసీ తండాలో ప్రజలందరూ కలిసికట్టుగా ఈ ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయం. అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను, అని తెలిపారు. స్థానిక ప్రజలందరూ కలిసి, క్రమశిక్షణతో జరుపుకున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సారంగపాణి, మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, 6 వార్డు కౌన్సిలర్ దేవేందర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీరెడ్డి, పోశాల వెంకన్న, కుమార్, శ్రీధర్, రామకృష్ణ, ఖీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టీకేఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా సి.హెచ్ ప్రభాకర్

వరంగల్, మే 19 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చిగురు మామిడి ప్రభాకర్ ను రాష్ట్ర నాయకత్వం నియమించింది. వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర కమిటీలో రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్ ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ ఏనుగుతల యాదగిరి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమకానికి సహకరించిన జిల్లా రాష్ట్ర నాయకులుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడుగా నియామకం చేసినందుకు ఆదినాయకత్వం ఆదేశాల మేరకు కమ్యూనిటీ అభివృద్ధికు కృషి చేస్తానని అన్నారు. రాజకీయంగా సామాజికంగాకుమ్మర సంఘం బలోపేతానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు .

## నిజమైన ఉద్యమకారులను చైర్మన్ గా నియమించాలి

### పార్టీలు మారే కేశవరావు ఉద్యమకారుడు కాదు

వరంగల్ సిటి మే19 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల కమిటీ చైర్మన్ గా కే కేశవరావు ను నియమించడం సరైంది కాదని వరంగల్ జిల్లాలోని తెలంగాణ ఉద్యమ కారులు అన్నారు. నిజమైన ఉద్యమకారులను చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తే సంతోషం వ్యక్తం చేసేవారమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర టీజీ ఏ అధ్యక్షులు కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మంగళవారం కరీమాబాద్ లో మరుపల్లి రవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఏనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని కేశవరావును చైర్మన్ గా నియమించడం అధికార పార్టీకి వత్తాసు పలకడమేనని అన్నారు. కాలయాపన చేయడానికి ఈ కమిటీ వేశారని అన్నారు. అచ్చ విద్యాసాగర్ మాట్లాడుతూ ఎంతోమంది ఉద్యమకారులు జైలు జీవితం గడిపారన్నారు. అధికారం ఎటు ఉంటే అటు వైపువెళ్లే కేశవరావుకు చైర్మన్ పదవి ఇవ్వడం సబబు కాదన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్లి రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అర్హత కలిగిన ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలము, ప్రతి నెల 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విలేకరులను ఫోటో వీడియోగ్రాఫర్లను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని కోరారు. అండర్ రైల్వే గేట్ జాక్ కన్వీనర్ దిడ్డి నరేందర్, ఉద్యమ నాయకులు నార్ల గిరి రమేష్, నహీం, సంకు నర్సింగం, నాగవెల్లి సాంబయ్య, మిట్టపల్లి రమేష్, అబ్దుల్ పాషా, శంకేసి లింగమూర్తి, కేతిరి రాజశేఖర్, మేకల ఎల్లయ్య, దిండిగాల సోమేశ్వర్, పరదేశి రాజేష్, అంకం దేవానంద్, కెంచ ఆనంద్, కాలే యాదయ్య, సోమ మధుకర్, బస్కే రాజేందర్, ఆవునూరు లక్ష్మి ్మ, మునిపల్లి జమున, కొడిపాక రమాదేవి, పల్లకొండ యాక లక్ష్మి ్మ, చిదురాల సుజాత, కొండపాక లక్ష్మి ్మ, సోమ ఉపేంద్ర, కె సురేందర్ యం రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో జిల్లా మొదటిస్థానం

**- ఎస్ఐఆర్ మ్యాపింగ్‌పై ప్రత్యేకశ్రద్ధ వహించాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే జిల్లా 90.59 శాతంతో మొదటిస్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. మంగళవారం జిల్లాసమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో ఓటరు జాబితా (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్డీవో, తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్‌వివరాలను కలెక్టర్ మండలాలవారీగా అడిగి తెలుసుకొని,



పలుసూచనలు చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకతతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్రఓటరు సవరణ ప్రక్రియను జూన్24 నుంచి జులై25 వరకు చేపట్టనున్నారన్నారు. ఈ సమయంలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తారన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఫారం6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. బీఎల్ఓలు పాస్వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టంచేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, అన్ని మండలాల తహసీల్దార్లు, చేర్యాల, ధర్మసాగర్, సిద్దిపేట తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పవర్ తొలగిస్తే ఉద్యమమే..

కొడకండ్ల, మే 19 ప్రభాతవార్త :

తమ చెక్‌పవర్ తొలిగిస్తే ఉద్యమం తప్పదని ఉపసర్పంచ్‌ల ఫోరం సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల్లో ఉపసర్పంచులకు ఉన్న ఉమ్మడి చెక్‌పవర్‌ను తొలగించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని కొడకండ్ల మండలం ఉపసర్పంచుల ఫోరం ప్రభుత్వాన్ని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. కొడకండ్ల మండలకేంద్రంలో మంగళవారం ఉపసర్పంచులఫోరం ప్రతినిధులు స్థానిక ఎంపీడీవో శంకర్‌నాయక్‌ని కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై వారు తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో కొందరు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కుమ్మక్కై గ్రామ నిధులను పక్కదారి పట్టిస్తూ, ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోచుకున్న ఉదంతాలను వారు ఈసందర్భంగా గుర్తుచేశారు.



అటువంటి అక్రమాలకు, అవినీతికి అడ్డుకట్ట వేసేందుకే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచులకు చెక్‌పవర్ కల్పించిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ ఆహక్కును కాలరాయాలని చూడటమంటే గ్రామాల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే కాకుండా, పాత అవినీతి రాజ్యానికి మళ్లీ తలుపులు బార్లా తెరవడమేనని ఫోరం ప్రతినిధులు మండిపడ్డారు. గ్రామాల్లో ఏకపక్ష నిర్ణయాలకు తావులేకుండా ఉండేందుకే ఉప సర్పంచుల భాగస్వామ్యం అవసరమని, దాన్ని దెబ్బతీయాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత తప్పదని వారు స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిని అడ్డుకుంటూ, ఉపసర్పంచుల హక్కులను కాలరాసే ప్రయత్నం ఎవరుచేసినా రాజకీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా గట్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రమాదకరమైన ఆలోచనలను పక్కనపెట్టి, ఉప సర్పంచుల గౌరవాన్ని, అధికారాలను యథాతథంగా కొనసాగించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల ఉపసర్పంచ్ మొహమ్మద్ షన్న, రంగాపురం ఉపసర్పంచ్ వెంకటయ్య, నర్సింగాపురం ఉపసర్పంచ్ కప్పలరంగయ్య, ఏడునుతుల ఉపసర్పంచ్ మహమ్మద్ యాకుబ్ పాషా, రామవరం ఉపసర్పంచ్ శ్రీనివాస్, లక్ష్మక్క పల్లి ఉపసర్పంచ్ రెహమాన్ పాల్గొన్నారు.

# ఈ రహదారిపై ప్రయాణం నరకప్రాయం..!

**- గుంతలతో దెబ్బతిన్న రహదారి**

**- ప్రమాదాలకు ఆహ్వానమే**

బచ్చన్నపేట, మే 19 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రం నుంచి చేర్యాలకు వెళ్లే జాతీయ రహదారిపై ప్రయాణం రోజురోజుకూ నరకప్రాయంగా మారుతోంది. ముఖ్యంగా ఇండియన్ పెట్రోల్‌బంక్ నుంచి కొడద్వటూరుకమాన్ వరకు రహదారి పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే గుంతల్లో నీరు



నిల్వ ఉండటంతో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఈ మార్గంలో నిత్యం భారీలోడ్లతో లారీలు వెళ్లుతుండడంతో వాటిలో నుంచి బస్తాలు, ఇతర సామగ్రి రోడ్డుపై జారిపడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారిపై ప్రయాణించడం ప్రమాదకరంగా మారిందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ రహదారిపై అనేక చిన్నా పెద్ద ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టి గుంతలను వెంటనే పూడ్చాలని, ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.










## భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జిల్లా ముందంజ: కలెక్టర్



జనగామ టౌన్, మే 19 ప్రభాతవార్త :

భూభారతి దరఖాస్తులను పరిష్కరించే అంశంపై జరిగే సమీక్ష సమావేశాల సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూభారతి దరఖాస్తులను పరిష్కరించడంలో తహసీల్దార్లు, వారి సిబ్బంది విస్తృతంగా కృషి చేయడంవల్ల రాష్ట్రస్థాయిలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ఈనేపథ్యంలో కలెక్టర్ తహసీల్దార్లను అభినందించారు. అనంతరం ఆయామండలాల వారీగా ఉన్నపెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగంపెంచాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ .గోపీరాం, అన్నిమండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

జనగామ టౌన్, మే 19 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఆరవ రోజైన మంగళవారం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 915మంది విద్యార్థులకు గాను 33మంది పరీక్షకు గైర్హాజరు కాగా 882మంది విద్యార్థులు (96.39శాతం) హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ 16మందికి గాను నలుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 12మంది విద్యార్థులు (75శాతం) హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సరానికి జరిగిన పరీక్షలకు గాను జనరల్ పరీక్షలకు 286మంది విద్యార్థులకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 281మంది విద్యార్థులు పరీక్షలకు(98.25శాతం) హాజరయ్యారని, అలాగే ఒకేషనల్ పరీక్షలకు 6మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు కాగా, నలుగురు విద్యార్థులు (66.66శాతం) హాజరయ్యారని తెలిపారు. జిల్లాలోని పలుపరీక్షా కేంద్రాలను డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి, డెక్ సభ్యులు సునంద, కృష్ణయ్య, ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డీఐఈవో తెలియచేశారు.

## పాడి పరిశ్రమతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నర్మెట, మే 19 ప్రభాతవార్త :

పాడిపరిశ్రమతో రైతులు ఆర్థికంగా అభివృద్ధిచెందవచ్చునని హెరిటేజ్ జనగామ ప్లాంట్ మేనేజర్ వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం నర్మెట మండలకేంద్రంలో హెరిటేజ్ పాల ఉత్పత్తిదారులకు పాడి పరిశ్రమపై అవగాహన కల్పించారు. పాడిరైతులకు సమీకృత దానతయారీ, మినరల్ మిక్సర్, గడ్డిపెంపకం, పాలఅభివృద్ధి, ఆర్గానిక్ ఫార్మింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పాలఉత్పత్తి పెరుగుదలకు కాల్షియం సప్లిమెంట్స్ ఎలావాడాలో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశు వైద్యుడు వెంకటేష్, అసిస్టెంట్ లక్ష్మణ్, హెరిటేజ్ పాల ఉత్పత్తి కేంద్రం నిర్వాహకుడు చెవులరాజు, రైతులు దన్నారపు వీరారెడ్డి, బండి నవీన్, స్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి ఉద్యోగుల సమిష్టి కృషి అవసరం

**సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి**

భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త

సింగరేణి అభివృద్ధికి ఉద్యోగుల సమిష్టి కృషి అవసరమని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాల్లో భాగంగా మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జీఎం రాజేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థ దేశ పారిశ్రామికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, సంస్థ మరింత పురోగతి సాధించాలంటే ప్రతి ఉద్యోగి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. ఉద్యోగుల సమిష్టి కృషి,




సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం, సంస్థ విజయాలకు మూల స్థంబలాంటివని అన్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను రక్షణ సూత్రాలకు అనుగుణంగా సాధించాలని, ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణ , రక్షణ పాటించాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులు వేగంగా మారుతున్నాయని, వాటికి అనుగుణంగా సింగరేణి రూపొందిస్తున్న ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయటంలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. సంస్థ ప్రతిష్టను కాపాడుతూ నాణ్యత కలిగిన బొగ్గు ఉత్పత్తిని అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటుజీఎం ఎస్ కవీంద్ర, ఏజీఎం జోతి, ఏరియా ఇంజనీర్ రాజారావు, డీజీఎం రాజేశ్వర్, కృష్ణప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, కేటికే 5వ గని మేనేజర్ మాచర్ల రమేష్, సంక్షేమాధికారి సందీప్‌కుమార్, ఐఎన్‌టియుసి బ్రాంచ్ వైస్ ప్రసిడెంట్ మధుకర్‌రెడ్డి, సీఎంఓఏ అద్యక్షులు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి పేరుతో సింగరేణి అధికారి మోసం

**పోలీసులను ఆశ్రయించిన మహిళా సింగరేణి ఉద్యోగి**

**కేసు నమోదు చేసిన పోలీసులు**

**పరారీలో సింగరేణి అధికారి**

భూపాలపల్లి,మే19, ప్రభాతవార్త

సహచర సింగరేణి మహిళా ఉద్యోగిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన సింగరేణి అధికారి ఉదంతం భూపాలపల్లి ఏరియాలో చోటు చేసుకుంది. తోటి మహిళా ఉద్యోగికి మాయమాటలు చెప్పి తీరా నిలదీయటంతో పెళ్లికి నిరాకరించటంతో దిక్కు తోచక తప్పని స్థితిలో పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో సదరు సింగరేణి అధికారిపై కేసు నమోదు కాగా పరారీలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో ఇంచార్జీగా పనిచేస్తున్న కట్ల పూర్ణచందర్ గతంలో కేటికే 1వ గనిలో డిప్యూటి మేనేజర్‌గా పనిచేశారు. ఆసమయంలో అక్కడ పనిచేస్తున్న మహిళా బదిలీ వర్కర్‌తో సన్నిహితంగా మెదలటంతో పాటు పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. ఈ విషయం గనిలో పుకార్లు షికార్లు చేయగా పూర్ణచందర్ కుటుంబ సభ్యులకు తెలియటంతో పలుమార్లు పంచాయతీ నిర్వహించినట్లు గనికి చెందిన పలువురు చెబుతున్నారు. గత కొన్ని మాసాల క్రితం పూర్ణచందర్ మైన్స్ రెస్క్యూ స్టేషన్‌కు ఇంచార్జీగా బదిలీపై రావటం, మహిళా ఉద్యోగి సైతం యార్కింగ్ సెక్యూరిటి గార్డుగా పదోన్నతి లభించటంతో జీఎం ఆఫీస్‌కకు బదిలీ చేశారు. ఇరువురు మధ్య ప్రేమాయణం కొనసాగగా పెళ్లి చేసుకోమని గత కొంత కాలంగా మహిళా ఉద్యోగి ఒత్తిడి చేస్తుండటంతో తప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు దిక్కు తోచని మహిళా ఉద్యోగి భూపాలపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు కట్ల పూర్ణచందర్‌పై కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నరేష్‌కుమార్ తెలిపారు. ఆయన కోసం తమ సిబ్బంది గాలిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సింగరేణి అధికారి పూర్ణచందర్‌కు వివాహం జరుగగా ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

## మృతి చెందిన అంగన్వాడి టీచర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

గణపురం, మే 19, ప్రభాత వార్త,

గణపురం మండలంలోని బీసీ కాలనీకి చెందిన అంగన్వాడి టీచర్ చామర్తి లత వడ దెబ్బతో మృతి చెందగా మంగళవారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, అంగన్వాడి సూపర్వైజర్ అఫ్సర్ సుల్తానా ఏ దబ్ల్యు సి అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు రేగూరి సరోజ!!న 20వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. విధి నిర్వహణలో మృతి చెందిన లత కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. వడదెబ్బతో లత మృతి చెందడం బాధాకరమని కొనియాడారు. అంగన్వాడీ టీచర్లు శ్యామల, కోమల తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ట్రక్ సీట్ల ఆలస్యంపై ఆగ్రహం**

**కొనుగోళ్లను వేగవంతం చేసి పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ తో కలిసి లక్ష్మీ నరసింహా**

**ఆగ్రో ఇండస్ట్రీని ఆకస్మిక తనిఖీ**

చిట్యాల, మే 19 ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, అక్రమాలు రుజువైతే మిల్లులను సీజ్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ లతో కలిసి మండల కేంద్రంలోని లక్ష్మీ న నరసింహా ఆగ్రో ఇండస్ట్రీ బాయిల్డ్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ ట్రక్ సీట్లు ఆలస్యంగా ఇవ్వడంపై మండిపడ్డారు. కాంటాలు పూర్తి అవ్వగానే ఆలస్యం చేయకుండా రైతులకు ట్రక్ సీట్లు ఇవ్వాలని ఆదేశించారు. సంబంధిత శాఖ అధికారులు మిల్లులను సందర్శించి, ట్రక్ సీట్ల ఆలస్యంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. రైస్ మిల్లుల ఎదుట వాహనాలు బారులు తీరి ఉంటున్నాయని, రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రక్ సీట్లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని, దీన్ని అధిగమించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు, దిగుమతుల్లో అవకతవకలకు పాల్పడితే ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. ఏ లాంటి వారినైనా వదిలేది లేదని, అవసరమైతే పోలీస్ కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు. మక్కల కొనుగోళ్లు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 90 శాతం పూర్తి అయినట్లు చెప్పారు. మండలంలోని తిరుమలాపురం గ్రామంలో మక్కల తరలింపుల్లో రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గ్రామంలో వాహనాలను అందుబాటులో ఉంచాలని అధికారులను కోరారు. తనిఖీల్లో పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డి ఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, చిట్యాల, టేకుమట్ల మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, కోటగిరి సతీష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మిల్లు యజమాని శంకరయ్య రైతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సోషలిజం సాధించటమే సందరయ్యకు ఘనమైన నివాళి

**సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త

పెట్టుబడి దారీ, దోపిడి వ్యవస్థను కూల్చి సమసామాజం, సోషలిజం సాధించటమే సందరయ్యకు ఘనమైన నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం సీపీఎం పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ కార్మికులను, పేదలను దోపిడికి గురిచేస్తున్న పెట్టుబడి దారి వ్యవస్థను కూల్చి సోషలిజం స్థాపించటమే కామ్రేడ్ సుందరయ్య పనిచేసారన్నారు. కులం, మతం పేరుతో సమాజాన్ని నిలువునా చీల్చింది పెట్టుబడిదారి వ్యవస్థ అని, పెట్రోల్, డిజిల్ ఆదా చేయండి, బంగారం కొనుగోలు చేయకండి అంటూ స్వయానా ప్రధాని ప్రచారం చేయటం వెనుక దాగి వున్న అసలు రహస్యం సంక్షోభమే అన్నారు. సామాజిక, రాజకీయ అసమానతలు పెంచి పోషించే దుర్మాగపు వ్యవస్థ అన్నారు. ఈ వ్యవస్థ మార్పు కోసం, కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు నేటి యువత సిద్ధం కావాలని బందు సాయిలు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గడప శేఖర్, రవికుమార్, మేకల మహేందర్, మునుకుంట్ల రాజేందర్, జ్ఞానేశ్వరీ, వసంతలక్ష్మి, గట్టు శంకర్, గడ్డం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 10 లీటర్ల గుడుంబా పట్టివేత కేసు నమోదు

చిట్యాల, మే 19 ప్రభాతవార్త:

అక్రమంగా నిషేధిత గుడుంబాను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై పోచపల్లి సతీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన తీగల రమ నిషేధిత గుడుంబా ను తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు చెప్పారు. ఆమె వద్ద ఉన్న 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

## యత్నారం అడవుల్లో అడవి బర్రె

**గుట్టుచప్పుడు కాకుండా కననం...!?**

మహాముత్తారం, మే 19, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని యత్నారం అడవి ప్రాంతంలో ఒక అడవి బర్రెను గుట్టుచప్పుడు కాకుండా కననం (పాతిపెట్టడం) చేసిన ఉదంతం తీవ్ర కలకలం రేపుతోంది. యత్నారం సెక్షన్ పరిధిలో జరిగిన ఈ ఘోరం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికంగా లభించిన సమాచారం ప్రకారం.. అనుమానితులు కొందరు అడవి బర్రె మృతదేహాన్ని అడవిలోనే పూడ్చిపెట్టారు. ఈ విషయం బయటకు పొక్కడంతో వన్యప్రాణి ప్రేమికులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ అడవి బర్రె వేటగాళ్ళు అమర్చిన విద్యుత్ తీగలకు లేదా ఉచ్చులకు చిక్కి బలైందా, లేక మరేదైనా అనారోగ్య కారణాల వల్ల మరణించిందా అనే కోణంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సహజ మరణమే అయితే అటవీ శాఖకు సమాచారం ఇవ్వకుండా గుట్టుగా ఎందుకు కననం చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ తీవ్రమైన ఉదంతంపై పెగడపల్లి అటవీ శాఖ రేంజర్ లాయక్ హుస్సేన్‌ను వివరణ కోరగా.. విషయం తమ దృష్టికి వచ్చిందని ప్రాథమికంగా ధృవీకరించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. నిందితులెవరు, అసలు అక్కడ ఏం జరిగిందనే విషయాలపై అటవీ శాఖ లోతుగా దర్యాప్తు చేస్తోందని పేర్కొన్నారు.



# పుచ్చలపల్లి సుందరయ్య జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

**-సిపిఎం రాష్ట్ర**

**కార్యదర్శివర్గ సభ్యులు నాగయ్య**

మహబూబాబాద్ రూరల్,మే19,ప్రభాతవార్త: పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య సూచించారు. సుందరయ్య 41వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం సీతారాంనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన స్మారకసభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జి.నాగయ్య మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య వెన్నుముకగా నిలిచారన్నారు. నైజాంలు, దొరలు, దేశ్ముఖ్‌లు, వెట్టిచాకిరి విముక్తి, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తికోసం అనే నినాదంతో 3వేల గ్రామాల్లో 10లక్షల ఎకరాలను పేదలకు పంచిపెట్టిన మహనీయులు సుందరయ్య అని కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, రామ, శెట్టి వెంకన్న, రాజమౌళి, రామ్మూర్తి, నాగన్న, భాగ్యమ్మ, వెంకన్న, శ్రీను, మహేందర్, లాలయ్య, గౌని వెంకన్న, రజాక్, కౌన్సిలర్ బాబు తదితరులు పాల్గొన్నారు.




**-సిపిఎం పార్టీలోకి భారీగా వలసలు:**

మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి సుమారు 50మంది సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య సమక్షంలో సిపిఎం పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఎం పార్టీ ప్రజల కోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.




## సుందరయ్య పోరాట జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

గార్ల,మే19,ప్రభాతవార్త:



మహనీయులు, మాజీ పార్లమెంట్ సభ్యులు పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, సీఐటియు రాష్ట్ర నాయకులు వంగూరి రాములు అన్నారు. మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో ప్రదర్శన నిర్వహించి జెండాలు ఎగురవేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ చిన్ననాటి నుండి అణగారిన వర్గాల సమస్యల పట్ల నిత్యం పోరాడుతూ వారి గొంతుకగా నిలిచాడన్నారు. వెట్టిచాకిరి, దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టాడన్నారు. అనంతరం ఇటీవల కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు గ్యాస్ సిలిండర్, స్టౌవ్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగమణి, ఈశ్వర్‌లింగం, ఎల్లయ్య, రమ, మౌనిక, సీతారం, ఝాన్సీ, పద్మ, నరేష్, శివకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈఏపీసెట్‌లో చిల్లంచర్ల విద్యార్థి సత్తా

**-రాష్ట్రస్థాయిలో 113వ ర్యాంక్ సాధించిన నూక సిద్దు**

మరిపెడ,మే19,ప్రభాతవార్త:



టీజీ ఈఏపీసెట్-2026 ఫలితాల్లో మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన విద్యార్థి నూక సిద్దు ప్రతిభచాటి రాష్ట్రస్థాయిలో 113వ ర్యాంక్ సాధించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంక్ సాధించడం జిల్లాకు గర్వకారణంగా మారింది. చిల్లంచర్ల గ్రామానికి చెందిన నూక అశోక్-సుమతి దంపతుల కుమారుడైన సిద్దు తన ప్రాథమిక విద్యను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించాడు. అనంతరం హన్మకొండలో ఇంటర్మీడియెట్ విద్యను పూర్తి చేశాడు. సిద్దు సాధించిన విజయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరిపెడ మాజీ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి విద్యార్థి సిద్దును శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సుధాకర్ రెడ్డి, గాదె వెంకటరెడ్డి, పిట్టల ధనుంజయ్, దూడపాక వెంకన్న, వెంకట్రాములు, శేఖర్, చిట్యాల వెంకన్న తదితరులు పాల్గొని సిద్దును అభినందించారు.

## పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రజా చైతన్యానికి వేగుచుక్క

**-ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి**

మరిపెడ,మే19,ప్రభాతవార్త:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రజా చైతన్యానికి వేగుచుక్కలాంటిదని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. మండలం లోని అబ్బాయిపాలెంలో మంగళవారం సుందరయ్య 41వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం వార్డు సభ్యులు నందిపాటి ఉప్పలమ్మ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సుందరయ్య కేవలం రాజకీయ నాయుడే కాకుండా గొప్ప ఆలోచనా పరుడని, ప్రజా ఉద్యమాలకు దిశా నిర్దేశం చేసిన మహానేత అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చారిత్రాత్మకమని అన్నారు. అంతటి మహనీయుని జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండ ఉప్పలయ్య, వెంకన్న, కామిండ్ల వెంకన్న, మాధవి, కృష్ణమూర్తి, సైదులు, మల్లయ్య, ధనమ్మ, ఉపేంద్ర, గంగా, సావిత్రి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,మే19,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా గుగులోతు కిషన్‌నాయక్ ఎంపికైయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ముసారాంబాగ్ రెవెన్యూ భవన్‌లో అసోసియేషన్ కన్వీనర్ కోవిద చంద్రమౌళి అధ్యక్షతన నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర కమిటీలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ సామాజిక ఉద్యమకారుడు, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్‌కు చోటు కల్పించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా కోవిద చంద్రమౌళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొంపెల్లి బిక్షపతి, గౌరవ అధ్యక్షునిగా కందుకూరి దేవదాస్‌తో పాటు ఆయా జిల్లాల నుండి రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ 2024 నుండి నేటి వరకు 25వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ పొందారని వారందరికి అందాల్సిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తామని కిషన్‌నాయక్ తెలిపారు.

## అదనపు కలెక్టర్ సంధ్యారాణిని కలిసిన ప్రజాప్రతినిధులు

వర్ధన్నపేట/మే 19 ప్రభాతవార్త:

జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణిని వర్ధన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఏ.సి.ఎస్) ఛైర్మన్ రాజేష్ ఖన్నా, ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థాన ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అదనపు కలెక్టర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి వర్ధన్నపేట పీఏసీఎస్ పరిధిలో రైతులకు అందుతున్న సేవలు, ఎరువులు , విత్తనాల పంపిణీలో పారదర్శకతను పెంచడంపై ఛైర్మన్ రాజేష్ ఖన్నా ,మల్లికార్జున స్వామి దేవస్థాన ఛైర్మన్ ప్రభాకర్ గౌడ్ అదనపు కలెక్టర్‌కు వివరించి పరిపాలనా పరమైన సహకారం అందించాలని జిల్లా యంత్రాంగం నుంచి తమకు పూర్తి సహకారం అందించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## నూతన సీఐ రఘుపతిరెడ్డిని కలిసిన 19వ వార్డు కౌన్సిలర్

**-చిదిరాల అరుణజ్ఞానేశ్వర్**

మహబూబాబాద్ టౌన్,మే19,ప్రభాతవార్త:




మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రఘుపతి రెడ్డిని మంగళవారం పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో తమవంతు కృషిచేయాలని చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ కోరారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

బయ్యారం,మే19,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని బాల్యతండా, జగ్గతండా, జగ్గతండా, బయ్యారం గ్రామాల్లో జిల్లా ఎక్సైజ్, డిటిఎఫ్, ఎస్టీఎఫ్, హైద్రాబాద్ టీంలు సంయుక్తంగా మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భూక్య చమిలి, తేజావత్ రాజి, జినుక ఉపేందర్, కున్సోత్ సురేష్, భూక్య దేవి, మూడు పత్రు ముద్దాయిలపై కేసులు నమోదు చేశారు. 18లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని 600లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ముద్దాయిలను తహశీల్దారు నాగరాజు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐలు నీరజ, అశోక్ కుమార్, ఎస్‌టిఎఫ్ సీఐ నాగరాజు, ఎస్సై కిరీటి, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంకుల ద్వారా రైతులకు పెద్ద పీట

**ఎమ్మెల్యే డా" భూక్య**

**మురళి నాయక్**

నెల్లికుదురు మే 19 ప్రభాతవార్త :



డిసిసి బ్యాంకుల ద్వారా రైతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్య మురళి నాయక్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన డిసిసిబి నెల్లికుదురు బ్రాంచ్ ను ప్రారంభించిన అనంతరం పిఏసిఎస్ చైర్మన్ కాసం లక్ష్మీ ్మ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు మండలంలో కేవలం ఒకే ఒక్క కమర్షియల్ బ్యాంకు ఎస్ బి ఐ ఉండడంతో ప్రజలకు రైతులకు బ్యాంకుల సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలవకూడదని ఉద్దేశంతో డిసిసిబి బ్యాంకు మంజూరు చేయించడం జరిగిందన్నారు దీని ద్వారా రైతులకు ఆర్థికపరమైన అవసరాలకు వ్యవసాయ అవసరాలకు విద్యార్థుల చదువు కొరకు బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు పొందవచ్చని తెలిపారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సొసైటీల ద్వారా యూరియా వ్యవసాయ పనిముట్లు బ్యాంకుల ద్వారా రుణాలు రైతుల రుణమాఫీ లాంటి అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు కొనుగోలు కేంద్రాలలో దాన్యం తరలింపు అధికారులు వేగవంతం చేశారని పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులెవరు ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే పంటల మార్పిడి అనివార్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ పులి వెంకన్న, జనరల్ మేనేజర్ జీ వీ ఉష శ్రీ , నాబార్డ్ డీడీఎం సాయిరాం,డి సి ఓ వెంకటేశ్వర్లు, డీజీఎం జంపాల అశోక్, ఏజీఎం స్రవంతి, ఏజీఎం కృష్ణ మోహన్, శ్రీరామగిరి, ఎర్రబెల్లి గూడెం సొసైటీల అధ్యక్షులు గుండా వెంకన్న, పొనుగోటి దేవేందర్ రావు,బ్రాంచి ఇన్చార్జ్ మేనేజర్ టి శోభన్, సూపర్వైజర్ మణిరత్నం, క్యాషియర్ శ్రీకర వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

## తొర్రూరు వార్త

## దేశ ఔన్నత్యాన్ని చాటేలా విద్యార్థులలో ప్రేరణ

నెల్లికుదురు మే 19 ప్రభాతవార్త:



దేశ ఔన్నత్యాన్ని చాటేలా కేంద్ర ప్రభుత్వం వారం రోజులపాటు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమం ఉందని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావు అన్నారు మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి సింగారం దీక్షి త్ ఫిబ్రవరి 7న జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో జరిగిన ప్రేరణ పోటీలలో గెలిచి మే 10 నుండి 16 వరకు గుజరాత్ లో అనుభవ పూర్వకంగా పాల్గొనడం జరిగిందని దానితోపాటు చత్రపతి శివాజీ కాలం నాటి మ్యూజియాలను సరస్సులను చూపించి వివరించారని తెలిపారు నేటి యువత విదేశీ మోజులో ఇతర దేశాలకు పరుగులెడుతున్నారని అలా కాకుండా భారతీయం గురించి అన్వేషించి దేశంలోని అన్ని రాష్ట్రాల యువత వారి ప్రదేశాల ఉన్నతిని గురించి దేశ ఔన్నత్యాన్ని చాటాలని ఇంత గొప్ప కార్యక్రమంలో పాఠశాల నుంచి ఎంపికై తెలంగాణ గొప్పతనాన్ని ప్రచురించినందుకు విద్యార్థికి అభినందనలు తెలిపారు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నెల్లికుదురు మే 19 ప్రభాతవార్త :



మండలంలోని వివిధ గ్రామాల ఆడపడుచులకు మంజూరైన కళ్యాణ లక్షి ్మ చెక్కులను మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పులి వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణ లక్షి ్మ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇలా అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు ఇటీవల వివాహం చేసుకున్న సుమారు 20 మంది యువతుల తల్లిదండ్రులకు చెక్కులను అందించడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ తోట శ్రీనాథ్, సర్పంచ్ మాధరి ప్రశాంత్ ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొన్నారు ..నాయకులకు ఎమ్మెల్యే పరామర్శ : మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో అనారోగ్య కారణాలవల్ల ఇటీవల చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎల్ది గోవర్ధన్ రెడ్డి తో పాటు సీతారాంపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి ని వారి స్వగృహాలకు వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన వెంట వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు ఉన్నారు

## ధాన్యం బస్తాలకు నిప్పు పెట్టి నిరసన గన్ని సంచుల మాయంపై రైతుల ఆగ్రహం

నర్సింహులపేట,మే19 ప్రభాతవార్త



ధాన్యం బస్తాలకు నిప్పు పెట్టి నిరసన తెలిపిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వస్త్రంతండాలో మంగళవారం జరిగింది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దనాగారం క్లస్టర్ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వస్త్రంతండాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో రైతులకు గన్ని సంచులు ఇవ్వకుండా గత నెలరోజుల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోమవారం వచ్చినటువంటి గన్నీ సంచులను మాయం చేసిన సంఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ధాన్యం బస్తాలకు నిప్పు పెట్టి నిరసన తెలిపారు.కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుందని ఉన్నతాధికారులు చొరవ తీసుకొని రైతులకు పరిష్కారం చూపాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఐకెపి సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

**ధాన్యం కొనుగోళ్ల వివరాలు,గన్నీ సంచుల పంపిణీపై అసహనం**

**విధుల నుంచి తొలగించాలని అధికారులకు ఆదేశాలు**

**కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహాశబరిస్**

నర్సింహులపేట,మే19 ప్రభాతవార్త



ఉద్యోగం చేస్తారా.. సస్పెండ్ చెయ్యాలా..మీలో ఎవరిని సస్పెండ్ చేయాలో మీరే చెప్పాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహాశబరిస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కలు,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రానికి రైతులు మక్కలు ఎన్ని తీసుకువచ్చారు.. ఎన్ని కాంటాలు అయినవి..ఇంకా ఎన్ని మిగిలి ఉన్నవి అని స్థానిక వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ ను,ఏఈఓ లు కళ్యాణి, మోనికలను ప్రశ్నించగా వారు ఒకరి మీద ఒకరు.. వారి దగ్గర ఉన్నవి వీరి దగ్గర ఉన్నాయని సమాధానం చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీరు ఉద్యోగం చేస్తున్నారా.. ఏం చేస్తున్నారు..అంటూ సస్పెండ్ చేయాల మీలో ఎవరిని చేయాలో మీరే చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల నుంచి తొలగించాలని అధికారులను ఆదేశించారు.త్వరగతిన మొక్కజొన్న నిల్వలను తరలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రవాణా సదుపాయం కల్పించేలా ట్రాక్టర్లు,లారీలు ఏ వాహనాలు లభిస్తే వాటితో మొక్కజొన్న తరలించి చర్యలు చేపట్టాలన్నారు.గన్నీ బస్తాల సమస్యపై రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.వాతావరణ పరిస్థితులతో ధాన్యాన్ని కూడా వెంటనే తరలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెదమాముల యాకయ్య,ఆమె వెంట సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,సివిల్ సప్లై అధికారులు రమేష్,మేనేజర్ నరసింహారావు,తహశీల్దార్ రమేష్ బాబు,మండల పంచాయతీ అధికారి కిన్నర యాకయ్య,వ్యవసాయ శాఖ అధికారులు వినయ్ కుమార్,ఏఈవో లు మోనిక,కళ్యాణి స్థానిక ఎస్సై వెంకన్న తదితరులు ఉన్నారు.



## పీడిత ప్రజల నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య

నెల్లికుదురు మే 19 ప్రభాతవార్త :



పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అన్నారు మంగళవారం మండలంలోని మునగలవీడు గ్రామంలో సుందరయ్య 41వ వర్ధంతి నిర్వహించారు అనంతరం బత్తిని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు 1913 మే 1న నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అలగానిపాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య చిన్న వయసులోనే సమాజంలోని అసమానతలను గమనించి కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ పేరు చివరన ఉన్న రెడ్డి కుల సూచికను తొలగించారు అని అన్నారు కమ్యూనిస్టు పార్టీలో చేరిన ఆయన దక్షి ణ భారతదేశంలో పార్టీ నిర్మాణానికి జీవితాన్ని అంకితం చేశారని కేరళ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో పార్టీ విస్తరణకు కీలకంగా పని చేశారని అన్నారు అఖిల భారత కిసాన్ సభ స్థాపనలో కీలక పాత్ర పోషించి రైతన్న ఉద్యమాలకు బలమైన పునాది వేశారని వారి స్ఫూర్తితో సరళీకరణ ఆర్థిక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్మించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండ వెంకన్న యాకోబు వీరయ్య కమలాకర్ పవన్ యాకయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పార్టీ అధ్యక్షుడుగా గోడిశాల శ్రీధర్ గౌడ్

నర్సింహులపేట,మే1 ప్రభాతవార్త:



తెలంగాణ రాజ్యాధికార పార్టీ రామన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా గొడిశాల శ్రీధర్ గౌడ్ ను నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఐల సాయికుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆదేశాల మేరకు.. నర్సింహులపేట మండల అధ్యక్షుడు ఐల సాయికుమార్ గోడిశాల శ్రీధర్ గౌడ్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం రామన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేయడం చేశారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆశయాలు,ఆకాంక్షల సాధన కోసం పనిచేయాలని వారు సూచించారు.ఎంపికకు సహకరించిన వారందరికీ శ్రీధర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు, మే 19, ప్రభాతవార్త

మహిళా పొదుపు సంఘాల బలుపేదానికి కృషి చేస్తున్న వివో ఎలా సమస్యలను పరిష్కరించాలని వివోఏల మండల సంఘం విజ్ఞప్తి చేసింది. తమ సమస్యల పరిష్కారం డిమాండ్ తో వివోఎల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా గూడూరు మండల వివోఏలు మంగళవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, అడిషనల్ కలెక్టర్ లను కలిసి వినతి పత్రాలు అందజేశారు. వివోఏల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివోఏలు



మల్లబోయిన శ్రీలత, వేముల శారద, స్వాతి, సిహెచ్ సుజాత, బి సుజాత, పి రజిత, నందిని, పి రమ, ఎం యమునా, డి రాము, బానోత్ లక్ష్మణ్, అజ్మీర కళ్యాణ్ పాల్గొన్నారు

## అమర జవాన్ కుటుంబానికి సాయం



గూడూరు, మే 19, ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్ లో ఇటీవల విధి నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన మండలంలోని సీతా నాగారం గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ బొమ్మగాని శ్రీను కుటుంబ సభ్యులను వరంగల్ సి ఏ పి ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి సురేంద్రనాథ్, వెలిగాటి శ్రీనివాస్, ఆగడాల శ్రీనివాస్, శ్రీరామ్, రమేష్ పాల్గొన్నారు.

## గూడూరులో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

గూడూరు, మే 19, ప్రభాతవార్త



గూడూరు బస్టాండ్ సెంటర్లో పోలీసులు మంగళవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గూడూరు సిఐ వినయ్ కుమార్ ఎస్సై గిరిధర్ రెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పోలీసులు ఒక్కసారిగా రోడ్డుమీదికి చేరుకొని నాలుగు వైపులా ప్రధాన రహదారులపై ఏకకాలంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్సులతో సహ నర్సంపేట, మహబూబాబాద్, నెక్కొండ మార్గాల వైపు వెళ్లే అన్ని వాహనాలను ఆపి తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాకాబంది కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు సి ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో గూడూరు, కొత్తగూడ, గంగారం పోలీసులు పాల్గొన్నారు.

## కారు ఢీ కొట్టి పాడి గేదెలు మృతి



గూడూరు, మే 19, ప్రభాతవార్త

వేగంగా వస్తున్న కారు ఢీకొని రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని బొద్దుగొండ గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ వైపు నుండి గూడూరుకు వస్తున్న ఓ కారు బొద్దుగొండ శివారులోని గండి తండా సమీపంలో రోడ్డుపై ఉన్న రెండు గేదెలను ఢీకొట్టడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ పాడి గేదెలు బొద్దుగొండ మాజీ ఎంపీటీసీ బంద నారాయణకు చెందినవి కాగా రూ. 2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నడికూడ, మే 19(ప్రభత వార్త)



:రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన నడికూడ మండల కేం ద్రంలోని రామకృష్ణాపూర్ – కంఠాత్మ కూర్ గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. నడికూడ మండల కేంద్రా నికి చెందిన ఆకారపు సుధాకర్ కుమారుడు ఆకారపు క్రాంతి కుమార్ తన ద్విచక్ర వాహనం పై మంగళవారం మధ్యాహ్నం హనుమకొండ కు వెళ్లి తిరిగి సాయంత్రం 5:30 స్వగ్రామానికి బయలుదేరగా మార్గ మధ్యలో రామకృష్ణా పూర్ – కంఠాత్మకూర్ గ్రామాల మధ్య గల వ్యవసాయ భూములలో గుర్తు తెలియని వ్యక్తులు వారి పంట అవశేషాలను కాల్చగా.. ఆ మంటలు రోడ్డు వైపు అలుముకుని విపరీతమైన పొగతో రోడ్డు మొత్తం కమ్మేయడంతో ..అదే సమయంలో గుర్తు తెలియని బొలెరో వాహనం ఢీ కొట్టగా.. ద్విచక్ర వాహన దారుడు క్రాంతి కుమార్ అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న దామెర పోలీసులు దర్యా ప్తు చేపట్టారు. పోలీసుల విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి వివాహం కాగా భార్య, కుమారుడు ఉన్నాడు

## ఉప్పల్ రైతు వేదిక వద్ద రైతుల ఆందోళన

### మొక్కజొన్న కొనుగోళ్లలో అవకతవకలపై ఆగ్రహం

కమలాపూర్: ప్రభాతవార్త

మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారుల తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉప్పల్ రైతు వేదిక వద్ద ఆందోళనకు దిగారు. మార్కెట్లో పైరవీదారులకే పెద్దపీట వేస్తున్నారని, నిజమైన రైతులు నాలుగైదు రోజులుగా పడిగాపులు కాస్తున్నా కొనుగోలు చేయడం లేదని రైతులు మండిపడ్డారు.కమలాపూర్ మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి, నేరెళ్ల, మాదన్నపేట, శనిగరం గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో మొక్కజొన్న ధాన్యాన్ని రైతు వేదికలకు తీసుకువచ్చారు. అయితే కొనుగోలు కేంద్ర నిర్వాహకులు నిబంధనలను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పైరవీ చేసిన వారి మొక్కజొన్నలను టోకెన్లు లేకపోయినా మొదట కొనుగోలు చేస్తున్నారని, అసలైన రైతుల సరుకు మాత్రం రోజుల తరబడి అక్కడే ఉండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. “అధికారులు చెప్పేది ఒకటి, చేసేది మరొకటి. రైతు రాజు అంటారు కానీ ఇక్కడ మాత్రం పైరవీదారులదే పైచేయి“ అని రైతులు ఆగ్రహాంతో అన్నారు. ఈ క్రమంలో కొనుగోలుదారులతో రైతులకు వాగ్వాదం జరిగింది. “రైతు కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి ఇన్ని ఇబ్బందులు పడటం సరికాదు. కొనుగోలు కేంద్రంలో పారదర్శకత పాటించాలి. టోకెన్ విధానాన్ని సక్రమంగా అమలు చేసి, ముందు వచ్చిన రైతు సరుకు ముందు కొనాలి. పైరవీలకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే“ అని వారు అన్నారు. రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ఎండకు, వానకు తట్టుకుని పంటను కాపాడుకుంటున్నామని, కొనుగోలు కేంద్రంలో మాత్రం అన్యాయం జరుగుతోందని రైతులు వాపోయారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి, అవకతవకలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

## ప్రజా పాలనలో మరో ముందడుగు

### త్వరలో అర్హులందరికీ కొత్త పింఛన్
### సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ

కొత్తగూడ మే19 ప్రభాతవార్త :



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందిని, గ్రామ నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు మరియు చేతివృత్తుల వారి సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ గ్రామ పంచాయతీ ప్రజలకు ఒక గొప్ప శుభవార్త అందింది. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలోనే కొత్త పింఛన్లు మంజూరు కానున్నాయి.కొత్తగూడ గ్రామ ప్రథమ పౌరురాలు, సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ వేగంగా కదులుతోందని ఆమె అన్నారు. నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే మా ప్రభుత్వ, పంచాయతీ పాలన ముఖ్య ఉద్దేశం. గ్రామంలో ఎంతో కాలంగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు త్వరలోనే కొత్త పింఛన్లు అందజేయబోతున్నాం. అర్హత ఉండి, సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయిన వారికి కూడా న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రక్రియ తుది దశకు చేరుకుందని, త్వరలోనే లబ్ధిదారుల జాబితాను వెల్లడించి పింఛన్ల పంపిణీ చేపడతామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటూ, అర్హులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని పాలకవర్గం స్పష్టం చేసిందన్నారు. ఈ సదవకాశాన్ని గ్రామ ప్రజలంతా గమనించి, సహకరించాలని సర్పంచ్ కోరారు

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

కేసముద్రం, మే 19, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కార్మికుడు గద్దల ప్రభాకర్ ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ మృతుడు ప్రభాకర్ కుటుంబ సభ్యులను ఓదార్చి 75 కిలోల బియ్యం, నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులుమంద ప్రవీణ్,తండ సంపత్,పలుస సునీతా వెంకన్న,జర్నలిస్ట్ లు రవి చంద్ర, మంద విక్రమ్,నలుగుర్తి ఉప్పలయ్య, మంద విక్రమ్, పలుస రాకేష్, పోలేపాక ఉప్పలయ్య, మంద శ్రీనివాస్, మంద సాయిబాబు, అన్నపాక వెంకన్న, గద్దల విజేందర్, మంద ప్రవీణ్, పందుల నాగేంద్రబాబు, గద్దల హరీష్, అజిత్ కుమార్, శ్రావణ్, భరత్ బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులకు ప్రభాకర్ భార్య గద్దల సునీత కృతజ్ఞతలు తెలిపారు

## ఐ లవ్ రీడింగ్ - ఐ లైక్ లైబ్రరీ కార్యక్రమానికి విశేష స్పందన

మే 19, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్



:ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ప్రారంభించిన ఐ లవ్ రీడింగ్ – ఐ లైక్ లైబ్రరీ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. కార్యక్రమం స్ఫూర్తితో పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు రాజిరెడ్డి, కోశాధికారి సుంకరి రవికుమార్ లు గార్డెన్ లోని బాలల గ్రంథాలయానికి, చిన్నారులకు ఉపయోగపడే పుస్తకాలను అందజేశారు. ఈ పుస్తకాలను లైబ్రేరియన్ అశోక్ కుమార్ స్వీకరించారు. పిల్లల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

# సింగరేణిలో మరో 9 కొత్త గనులు

## 20 ఏళ్ల పాటు బొగ్గు ఉత్పత్తికి ప్రణాళికలు ప్రభుత్వ చొరవతో ముమ్మర ప్రయత్నాలు రాష్ట్రంలో ఇంధన అవసరాలు, ఉపాధి అవకాశాల పెంపు

భూపాలపల్లి, మే19, ప్రభాతవార్త

సింగరేణిలో 2027=28 నాటికి నాలుగు గనులు మూతపడుతున్న క్రమంలో ఏడాదికి 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచి పోనున్నది. అయితే కొత్తగా ప్రారంభించనున్న ఐదు ప్రాజెక్టులతో ఈ లోటును భర్తీ చేసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణి సంస్థ మరో 20 ఏళ్లలో 9 ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి తగ్గకుండా రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చే అవకాశం ఉంది. సింగరేణి ప్రాంతంలో ఇప్పటికే బొగ్గు తవ్వకాలు పూర్తి చేసుకొని మూతపడిన భూగర్భ గనులలో ఇంకా మిగిలి ఉన్న బొగ్గును వెలికితీయటం కోసం ఈ ప్రాజెక్టులను చేపడుతున్నారు.

సింగరేణి సంస్థకు ఉజ్వల భవిష్యత్‌ను అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో కొత్త గనుల ఏర్పాటుకు ముమ్మర సన్నాహాలు చేస్తున్నది. బొగ్గు నిల్వలు అయిపోయి మూతపడుతున్న గనుల ఉత్పత్తిని భర్తీచేయడానికి, అక్కడ పనిచేసే కార్మికులకు ఉపాధి అవకాశాలను కొనసాగించడానికి, పెరుగుతున్న రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చడానికి కొత్త గనులను ప్రారంభించాలని, దీనికి సంబంధించిన సన్నాహాలు, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సింగరేణి యాజమాన్యంను ప్రభుత్వం ఆదేశించటం జరిగింది. దీనిపై వెంటనే స్పందించిన సింగరేణి యాజమాన్యం సింగరేణి పరిధిలో మరో 9 ప్రాజెక్టులు చేపట్టడానికి ప్రణాళికలను రూపొందించి కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతికి కోసం ప్రతిపాదనలను సమర్పించింది. ఈ ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇందన శాఖ మంత్రి భట్టి విక్రమార్కలు దేశ రాజధానికి ఇప్పటికే రెండు సార్లు వెళ్లి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కొత్త గనులకు అనుమతులను ఇవ్వాల్సిన ఆవశ్యకతను వివరించటం జరిగింది. దీంతో ఇప్పటికే 3 గనులకు అనుమతులు రాగా వీటిలో ఒడిశాలోని నైనీ బ్లాకులో అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించారు. అలాగే కొత్తగూడెంలోని వీకే కోల్‌మైన్స్‌కు కూడా అన్ని అనుమతులు రాగా బొగ్గు ఉత్పత్తికి సిద్ధమైంది.

**సింగరేణిలో కొత్త గనుల వివరాలు........**

వీకే కొత్తగూడెం కోల్‌మైన్.....190 మిలియన్ టన్నులు

జెకె ఓపెన్‌కాస్టు ఇల్లందు ఏరియా....19.68 మిలియన్ టన్నులు

రామగుండం ఓసీపీ 1 విస్తరణ (ఆర్జీ 3)......181.60

గోలేటి ఓపెన్‌కాస్టు (బెల్లంపల్లి ఏరియా).......38.98 మిలియన్ టన్నులు

ఎంవికే ఓపెన్‌కాస్టు ..........30.34 మిలియన్ టన్నులు

మణుగూరు ఓసీపీ ఎక్స్‌టెన్షన్ (మణుగూరు ఏరియా)....40.45 మిలియన్ టన్నులు

ఆర్‌కేపి ఓసీపీ ఫేజ్ 2 (మందమర్రి ఏరియా)......34.42 మిలియన్ టన్నులు

పీకే కోల్‌మైన్స్ కొండాపూర్ (మణుగూరు ఏరియా).....62.00 మిలియన్ టన్నులు

# రైస్ మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

## ధాన్యం కటింగ్ చేస్తే మిల్లులను సీజ్ చేసి కేసులు పెడతాం ఎమ్మెల్యే జి ఎస్ ఆర్, కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం, మే 19, ప్రభాత వార్త,

ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి



గణపురంలోని జానకిరామ్ రైస్ మిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయిన వెంటనే రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని, మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.

# ఆధునిక సాంకేతికతతో ప్రజలకు మెరుగైన ఆరోగ్య పరీక్షలు

వర్ధన్నపేట/మే 19 ప్రభాత వా

ప్రజల ఆరోగ్యమే పరమావధిగా మహా ఆది సేవా సంస్థ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎస్.వి.ఎస్ హాస్పిటల్ వారు సౌజన్యాన్ని అందించగా, బ్లూ క్లౌడ్ సాఫ్ట్ టెక్, హైదరాబాద్ సంస్థ సాంకేతిక సహకారాన్ని అందించి సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు, అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్వహించిన ఈ శిబిరం స్థానికులలో మంచి స్పందనను పొందింది. ముఖ్యంగా ఈ కింది పరీక్షలను ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించారు.

ఏ.ఐ బేస్డ్ ఫేస్ స్కానింగ్, అత్యాధునిక కృత్రిమ మేధస్సు సాంకేతికతతో ముఖ కవళికల ద్వారా ఆరోగ్య స్థితిని అంచనా వేసే పరీక్ష.

హెచ్.బి.ఏ1సి బ్లడ్ టెస్ట్, రక్తంలో చక్కెర స్థాయిలను ఖచ్చితంగా తెలుసుకునేందుకు ఈ పరీక్షను నిర్వహించారు. గుండె , ఇతర పరీక్షలు ఈసీజీ , రక్తపోటు (బీపీ) వంటి ప్రాథమిక




ఆరోగ్య పరీక్షలను నిపుణుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో ఎస్.వి.కె హాస్పిటల్స్ యజమానులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ విక్రమ్ కుమార్, శేఖర్, బ్లూ క్లౌడ్ సాఫ్ట్ టెక్ ప్రతినిధులు గోవర్ధన్, డాక్టర్ అనూష , వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ , పట్టణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను, ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ శిబిరం ద్వారా అనేకమంది స్థానికులు తమ ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవడమే కాకుండా, తదుపరి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యుల నుండి విలువైన సలహాలను పొందారు. పేద ప్రజల ఆరోగ్య రక్షణకు స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.

# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

## -జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో కలెక్టర్ నుండి కిందిస్థాయి అధికారి వరకు ఆకస్మికంగా పర్యటనలు చేపట్టి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. గత వారం రోజుల్లో 13వేల 434మంది రైతుల (214) కేంద్రాల నుండి 97వేల 246మెట్రిక్ టన్నుల ధాన్యంకు 89వేల టన్నుల ధాన్యాన్ని సేకరించి 73వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులు, గోదాములకు తరలించడం జరిగింది. ప్రాథమిక సహకార సొసైటి, ఐకెపి, గిరిజన కార్పోరేషన్, మెప్మాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రక్రియను పూర్తిగా పరిశీలించాలన్నారు. మొక్కజొన్నల జిల్లా లక్ష్యం 1లక్ష 37వేల 910 మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటి వరకు 82వేల 363.900మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలు 16059మంది రైతుల నుండి 16లక్షల 47వేల 278మక్కల బ్యాగులను ఊహించని విధంగా రికార్డుస్థాయిలో కొనుగోలు చేసి తరలించినట్లు తెలిపారు. రానున్న వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం పూర్తి చేయుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు.

# ఇందిరా మహిళా శక్తి టీ స్టాల్ ప్రారంభం

## ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ్

ప్రభాతవార్త పర్వతగిరి:



వరంగల్ జిల్లా పర్వతగిరి మంగళవారం రోజున ఎంపీడీవో కార్యాలయంలో మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పరచట కొరకే ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి వర్ధన్నపేట శాసనసభ్యులు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి నాగరాజ్ అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఆధ్వర్యంలో మదర్ తెరిస ఆర్థిక సహకారంతో చౌటపెల్లి వసుంధర గ్రామైక్య గుర్రాల లావణ్య .. 2 లక్షల వ్యయం తో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి టీ స్టాల్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో 59 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నర్సుడ వెంకటయ్య స్థానిక తాసిల్దార్ వెంకటస్వామి ఎంపీడీవో శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు చీదురు శంకర్ మట్టపల్లి వెంకటేశ్వరర తక్కలపల్లి శ్రీనివాస్ ఏపీఎం రాజీర్ ఎమ్మెస్ ప్రతినిధులు స్వప్న ఫరీదా రజిత సీసీలు గోలి కొమురయ్య సుధాకర్ శ్యామ్ దేవేంద్ర సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

# బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో నాకాబందీ

బయ్యారం,ప్రభాతవార్త,మే 19.



జిల్లా ఎస్పి డా. శబరిష్ ఆదేశానుసారం మండలంలో అక్రమ రవాణాను అరికట్టడానికి, శాంతిభద్రతలను కాపాడటానికి గార్ల బయ్యారం సీఐ ఆధ్వర్యంలో ఇల్లందు మహబూబాబాద్ హైవే రోడ్డుపై ఆకస్మిక తనిఖీలలో భాగంగా నాకాబందీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనుమానిత వ్యక్తుల ద్విచక్ర వాహనాలు,కార్లు,ఇతర వాహనాలను ఆపి విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ,దొంగతనాలు,చైన్ స్నాచింగులు, గంజాయి,ఇతర మత్తుపదార్థాల రవాణాను అడ్డుకోవడానికి నాకాబందీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ధ్రువపత్రాల పరిశీలన,డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్,ఇన్సూరెన్స్ వంటి పత్రాలు సక్రమంగా లేని వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు. ఎస్ఐలు ప్రశాంత్ బాబు, సాయి కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.